




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :40 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 16 అక్టోబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 40 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 16 OCTOBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## నేడు ఏపీ క్యాబినెట్ సమావేశం...
## కీలక పాలసీలపై తుది నిర్ణయం!

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ భేటీ
- ఆరు కీలక పాలసీలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం
- మూడు నెలల పాటు ఆయా పాలసీలపై కసరత్తులు చేసిన అధికారులు
- వరుస సమీక్షలతో దిశా నిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన రేపు రాష్ట్ర క్యాబినెట్ భేటీ జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో జరగనున్న ఈ క్యాబినెట్ సమావేశంలో ఆరు నూతన పాలసీలపై చర్చించే అవకాశం ఉంది. ఈ నూతన పాలసీల అమలుకు సిద్ధమైన కూటమి ప్రభుత్వం, ముందుగా క్యాబినెట్ లో చర్చించనుంది. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఎన్నికల హామీ మేరకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, పెట్టుబడులు ఆకర్షించేలా ఆయా శాఖల్లో నూతన పాలసీలు తీసుకురానున్నారు. ఈ పాలసీలపై అధికారులు మూడు నెలల పాటు విస్తృతస్థాయిలో కసరత్తులు చేసి, ఓ కొలిక్కి తీసుకువచ్చారు. ద ఇప్పటికే దాదాపు 10 శాఖల్లో నూతన పాలసీలను సిద్ధం చేశారు.ఇటీవల కాలంలో సీఎం చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహిస్తూ, పాలసీల రూపకల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ వచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, జాబ్ ఫస్ట్ ప్రధాన లక్ష్యంతో ఈ పాలసీలకు తుదిరూపు కల్పించారు. పారిశ్రామికా భివృద్ధి, ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ, ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలపై రేపు క్యాబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## మద్యంపై 2 శాతం సెస్ విధించిన ఏపీ ప్రభుత్వం



- ఈ రోజు నుంచి ప్రారంభం కానున్న కొత్త వైన్ షాపులు
- రిహాబిలిటేషన్ సెస్ విధించిన ఏపీ ప్రభుత్వం
- ఈ ఆదాయాన్ని డ్రగ్స్ నియంత్రణ, రిహాబిలిటేషన్ సెంటర్లకు వినియోగిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఏపీలో ఈ రోజు నుంచి కొత్త వైన్ షాపులు ప్రారంభం కానున్నాయి. దీనికి ఒక రోజు ముందే రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యంపై 2 శాతం సెస్ విధిస్తున్నట్లు ప్రకటించింది. దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని డ్రగ్స్ నియంత్రణ, రిహాబిలిటేషన్

వివరాలు 2లో..

## ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యం..

### ఎగ్జిట్‌పోల్స్‌కు శాస్త్రీయత లేదు: సీఈసీ రాజీవ్ కుమార్ కీలక వ్యాఖ్యలు




- ఎగ్జిట్ పోల్స్‌కు ఎలాంటి శాస్త్రీయత లేదన్న సీఈసీ
- అంచనాలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందన్న ఎన్నికల సంఘం
- ఎగ్జిట్ పోల్స్ విషయమై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన
- ఈవీఎం ట్యాంపరింగ్‌ను తోసిపుచ్చిన సీఈసీ

వివరాలు 2లో..

## ఐఏఎస్ లకు చుక్కెదురు...

### డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలు పాటించాలన్న క్యాట్



- ఇటీవల సొంత రాష్ట్రాల క్యాడర్ లకు పలువురు ఐఏఎస్ ల బదిలీ
- క్యాట్ ను ఆశ్రయించిన ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, సృజన
- ఐఏఎస్ ల పిటిషన్లను విచారించిన క్యాట్
- డీవోపీటీ ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరణ

వివరాలు 2లో..

## ఇలాంటి ఐరన్ ఫెన్సింగ్ ఏ దేశాధ్యక్షుడి ఇంటికీ లేదు

- తాడేపల్లిలో జగన్ ఇంటి ఫెన్సింగ్ కు రూ.12.85 కోట్లు దుర్వినియోగం చేశారన్న పట్టాభి
- గ్రేట్ ఫెన్సింగ్ ఆఫ్ తాడేపల్లి ప్యాలెస్ అంటూ విమర్శలు
- ప్రపంచంలో ఇలా ఎవరూ నిర్మించుకోలేదని వ్యాఖ్యలు

వివరాలు 2లో..



## ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం

- స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారం ఈడీ దర్యాప్తు
- సీమెన్స్ సంస్థ ఆస్తుల అటాచ్
- ఢిల్లీ, ముంబయి, పుణే నగరాల్లోని ఆస్తుల అటాచ్

పెన్ పవర్ డెస్క్:ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రూ.23.54 కోట్ల మేర ఆస్తులు అటాచ్ చేసినట్టు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నేడు ప్రకటిం చింది. ఢిల్లీ, పుణే, ముంబయి నగరాల్లోని సీమెన్స్ సంస్థ ఆస్తులు అటాచ్ చేసినట్టు ఈడీ

వివరాలు 2లో..




## వైసీపీ కీలక నేత సజ్జలపై లుక్ అవుట్ నోటీస్.. ఢిల్లీ విమానాశ్రయంలో అడ్డగింత!

- ముంబై నటి కాదంబరి జెత్వానీపై వేధింపుల కేసు
- నిందితులుగా సజ్జల, అవినాశ్, తలశిల తదితరులు
- నిందితులపై పోలీసుల లుక్ అవుట్ నోటీసులు

పెన్ పవర్ డెస్క్:బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీపై వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్న వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుక్ అవుట్ నోటీసు జారీ అయింది. దీంతో ఆయనను ఢిల్లీ విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకు న్నారు. తనను అడ్డుకోవడంపై ఆయన అసహనం

వివరాలు 2లో..



## ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే పోటీ చేయను

- ఈవీఎంల ద్వారా మోసం జరుగుతుందన్న రాచమల్లు
- బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే స్వచ్ఛమైన ఫలితాలు వస్తాయని వ్యాఖ్య
- ఈ అంశంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని విన్నపం

పెన్ పవర్ డెస్క్:ఈవీఎంలపై నమ్మకం లేదని, బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలను నిర్వహించాలని వైసీపీ అధినేత జగన్ ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... 2029 ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా ఎన్నికలను నిర్వహిస్తే పోటీ చేయబోనని తెలిపారు. ఈవీఎంల ద్వారా ఎన్నికలను నిర్వహిస్తే... పోటీ చేసినా ఫలితం ఉండదని చెప్పారు. ఈ ఎన్నికల్లో

వివరాలు 2లో..



## అదే జరిగితే టీడీపీ ఇక రెండేళ్లు మాత్రమే అధికారంలో ఉంటుంది

- జమిలీ ఎన్నికలు జరిగితే టీడీపీ ప్రభుత్వం రెండేళ్లు మాత్రమే ఉంటుందన్న కాకాణి
- టీడీపీ నేతలు చెప్పినట్టుగా చేయవద్దని అధికారులకు హెచ్చరిక
- ఎల్లో బ్యాచ్ బాగు కోసమే చంద్రబాబు మద్యం పాలసీ అని విమర్శ



పెన్ పవర్ డెస్క్:జమిలి ఎన్నికలపై వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2027లో జమిలి ఎన్నికలు జరిగేట్టయితే, టీడీపీ ఇక రెండేళ్లు మాత్రమే అధికారంలో ఉంటుందని అన్నారు. ఈ లోపు టీడీపీ నేతలు చెప్పినట్టుగా అధికారులు నడుచుకోవద్దని, వారి మాటలు వినే అధికారులకు ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. కొత్త మద్యం దుకాణాల్లో 90 శాతం టీడీపీ నేతలకే దక్కాయని కాకాణి అన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే లాటరీ ప్రక్రియ కొనసాగిందని ఆరోపించారు. మంత్రులు, ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే షాపుల ఎంపిక జరిగిందని అన్నారు.

వివరాలు 2లో..

## మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఇదే...
## నవంబర్ 23న ఫలితాలు

- మహారాష్ట్రలో ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు
- అక్టోబర్ 22న నోటిఫికేషన్, 29 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఝార్ఖండ్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు



పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు ప్రకటించింది. మహారాష్ట్రలో ఒకే దశలో, ఝార్ఖండ్‌లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన

వివరాలు 2లో..

## ఉచితాలపై సుప్రీంకోర్టులో విచారణ... కేంద్రం, ఎన్నికల కమిషన్‌లకు నోటీసులు

- ఉచిత హామీలను లంచాలుగా పరిగణించాలంటూ బెంగళూరు న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్
- ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ
- ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న పలు కేసులను కూడా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం

పెన్ పవర్ డెస్క్:ఎన్నికల సమయంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా పార్టీలన్నీ వరుసగా ఉచిత హామీలు గుప్పించడం సర్వసాధారణం అయిపోయింది. ఇదే విషయమై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. విచారణ అనంతరం కోర్టు... ఎన్నికల కమిషన్‌తో పాటు కేంద్రానికి నోటీసులు ఇచ్చింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలను లంచాలుగా పరిగణించాలని కోరుతూ బెంగళూరుకు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# జమ్మూకు రాష్ట్ర హోదా సాధ్యమేనా...

పది సంవత్సరాల సుదీర్ఘ ఎదురు చూపుల తర్వాత జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు ఎట్టకేలకు ముగిశాయి. ప్రజలంతా పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొని, తమ నిర్ణయాన్ని వెల్లడించారు. గతంతో పోలిస్తే పెద్దగా మార్పుల్లేని ఫలితాల్లో జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ పొత్తుతో నేషనల్ కాన్ఫిరెన్స్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇక, బీజేపీ కాస్త ఎక్కువ ఆశించినప్పటికీ అనుకున్నట్లే జమ్మూలో ఉనికి చాటుకుంది. అయితే, ఎన్నికలకు ముందు ఈ రెండు పార్టీలూ ఇచ్చిన హామీ ఒక్కటే? ఎన్నికల తర్వాత జమ్మూ కశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇస్తామూ అని! మరి, ఈ హామీ నెరవేరుతుందా? జమ్ముకాశ్మీర్‌కు ఇప్పట్లో రాష్ట్ర హోదా సాధ్యమా?బీజేపీ రాజకీయాల్లో జమ్మూ కాశ్మీర్‌కు ఒక ప్రత్యేక స్థానం ఎప్పుడూ ఉంటుంది. పదేళ్లు భారతదేశాన్ని పాలించి, మూడో సారి కూడా కేంద్రంలో పవర్ సాధించిన బీజేపీ ప్రభుత్వం ఇప్పటికీ కాశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. ఇలా ఎందుకు అనే ప్రశ్నకు అనేక వాదనలు ఉన్నాయి. అయితే, బీజేపీ చెప్పేది మాత్రం ఆ ప్రాంతంపై పాకిస్థాన్ హస్తం పడకుండా చేయడం కోసమేననీ, అక్కడి తీవ్రవాదాన్ని అంతం చేయడానికే అని చెబుతోంది. అందుకే ఆర్టికల్ 370 రద్దు చేసినట్లు వెల్లడించింది.కాశ్మీర్ రీఆర్గనైజేషన్ చట్టాలు అన్నీ అందులో భాగంగానే చెబుతారు. మొత్తానికి ఎన్నికల ముందే కేంద్ర ప్రభుత్వం అన్ని సర్దుబాట్లూ చేసింది. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ సీట్ల కేటాయింపులు, లెఫ్టినెంట్ గవర్నర్లకు పెంచిన అధికారాలతో బీజేపీ వ్యూహం పకడ్బంధీగా ఉంది. సుప్రీం కోర్టు ప్రమేయంతో జరిగిన ఎన్నికల్లో గెలుపు తమదంటే, తమదంటూ సవాళ్లు విసురుకున్న పార్టీలకు ఓటర్లు తమ తీర్పును చెప్పారు. ఇప్పుడున్న ప్రశ్నల్లా? జమ్మూ కశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా దక్కుతుందా..? లేదంటే, కేంద్ర పాలిత ప్రాంతంగానే కొనసాగుతుందా? అని.ఎప్పటిలాగే ఫలితాల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. జమ్మూలో బీజేపీ తన ఉనికిని చూపించగా? కాశ్మీర్ వ్యాలీలో నేషనల్ కాన్ఫిరెన్స్ ప్రభావం కొనసాగింది. గతంలో బీజేపీతో పొత్తు పెట్టుకున్న మరో ప్రాంతీయ పార్టీ పీడీపీకి చుక్కెదురయ్యింది. ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్లు హంగ్ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశమే లేదు. కాంగ్రెస్‌తో కలిసిన నేషనల్ కాన్ఫిరెన్స్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.అయితే, ఎన్నికలకు ముందు అటు ఒమర్? ఇటు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇద్దరి హామీల్లో కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడం ప్రధానాంశంగా ఉంది. బీజేపీ అయితే ఎన్నికల ప్రచారంలో ఇంకాస్త ముందుకెళ్లి, బీజేపీ గెలిస్తే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను కూడా భారత్ తిరిగి సొంతం చేసుకుంటుందని ప్రకటించారు. ఇప్పుడు, ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. ఈ సంగతి పక్కన పెడితే? బీజేపీ చెప్పినట్లు జమ్ము కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా ఇస్తారా లేదా అన్నదే ఇక్కడ ప్రశ్న.ఒమర్ అబ్దుల్లా కూడా, ఎన్నికల గెలుపు తర్వాత మాట్లాడుతూ? రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి సమర్పిస్తామని అన్నారు. ఇందులో భాగంగానే నియోజవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసగా జరుగుతాయని అన్నారు. అయితే, ఎన్నికల మూడ్‌లో ఉన్నప్పుడు కొందరు నేతలు జమ్మూ కశ్మీర్‌ను భారత రాజధాని ఢిల్లీతో పోల్చుతూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై, ఒమర్ అబ్దుల్లా ఘాటుగా స్పందించారు.కాశ్మీర్‌ను ఢిల్లీతో పోల్చవద్దనీ? బీజేపీ పెద్దలే ఎన్నికల తర్వాత కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ఇక, 2019 వరకూ కాశ్మీర్ రాష్ట్రంగానే ఉందనీ? ఈ ప్రాంత ప్రజలకు తిరిగి రాష్ట్రాన్ని ఇవ్వడం కేంద్రం బాధ్యత అని అన్నారు. 2019లో జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అక్కడ రాష్ట్ర హోదా రద్దయ్యింది. జమ్మూ కశ్మీర్‌ను రెండుగా చీల్చి, లద్ధాక్, జమ్మూ కశ్మీర్‌లను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చారు. అప్పటి నుండీ కాశ్మీర్ ఎన్నికలపై కాలయాపన జరుగుతూనే ఉంది.ఇప్పుడు, ఎన్నికలు జరిగాయి. అయితే, ఈ ఎన్నికల ప్రచారంలో పలుసార్లు కేంద్ర మంత్రి అమిత్ షా.. ఎన్నికల తర్వాత జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని అన్నారు. హోం మంత్రి అమిత్ షా చెప్పినట్లు జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని చెప్పినప్పటికీ? ఎప్పుడు ఇస్తామన్నది మాత్రం స్పష్టంగా చెప్పలేదు. సమయం వచ్చినప్పుడు యూటీ నుండి రాష్ట్రంగా చేస్తామని అన్నారు. నిజానికి, 2019లో కశ్మీర్ రాష్ట్ర హోదాని రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఒమర్ అబ్దుల్లా ఒక శపథం చేశారు. కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంత వరకూ జమ్మూ కశ్మీర్ అసెంబ్లీలో అడుగుపెట్టనని అన్నారు.తాజా ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుండి పోటీ చేసి, రెంటిలోనూ విజయం సాధించారు. ఇక, ఇప్పుడు ప్రభుత్వాన్ని కూడా ఆయనే ఏర్పాటు చేయనున్నారు. మరి, రాష్ట్ర హోదా వచ్చినప్పడే అసెంబ్లీలో అడుగుపెడతానన్న అబ్దుల్లా? కేంద్రం కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇచ్చేవరకూ పరిపాలన కొనసాగించరా అంటే కాకపోవచ్చు. ఆయన మాటలను ప్రజలు మరో విధంగా అర్థం చేసుకోవాలి. గెలిస్తే త్వరగా తీసుకొస్తామనే ఆలోచనలో అబ్దుల్లా ఆ శపథం చేసుండాలి. ఏది ఏమైనా, అమిత్ షా మాట మీద నిలబడతారా లేదా అన్నదే ఇప్పుడు తేలాల్సి ఉంది.ఒకవేళ జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తే? గతంలో ఉన్నట్లే అది లద్ధాక్‌తో కలిసి ఉంటుందా..? కాదు, ఉండదు. ఇది స్పష్టంగానే ఉంది. లద్ధాక్ ఇకపైన కూడా కేంద్ర పాలితంగా ఉంటుందన్నది స్పష్టం. ఎందుకంటే, ఆర్టికల్ 370తో ప్రత్యేక ప్రతిపత్తి గల జమ్మూ కశ్మీర్‌లో ఉన్న లద్ధాక్ మళ్లీ అందులో కలవడానికి ఆర్టికల్ 370 లాంటి పరిస్థితులు రానే రావు. ఇది కూడా అమిత్ షా గతంలోనే స్పష్టం చేశారు.అమిత్ షా వ్యాఖ్యలను బట్టి, జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 అంశమనేది చరిత్రలో కలిసిపోయింది. ఎందుకంటే, దాని వల్లనే కశ్మీర్‌లో తీవ్రవాదం వేళ్లూనుకుంది. అందుకే, దాన్ని రద్దు చేసి, కాశ్మీర్‌ని శాంతికి, అభివృద్ధికి దగ్గర చేశాము అన్నది అమిత్ షా వ్యాఖ్యలకు అర్థం. అయితే, కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇచ్చి, తాజాగా గెలిచిన ఒమర్ అబ్దుల్లా చేతికి పగ్గాలు ఇస్తే? మళ్లీ పాత పరిస్థితులే వస్తాయనే వాదన భవిష్యత్తులో బీజేపీ నేతలు తీసుకువస్తారా లేదా అన్నది చూడాలి. ఎందుకంటే, రాష్ట్ర హోదా ఇచ్చేది మోడీ మాత్రమే అని చెప్పిన అమిత్ షా? దీన్ని ఒమర్ అబ్దుల్లా ఖాతాలోకి చేరనిస్తారా అనేది సందేహం. అది అవ్వదమ్మా అంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.

# ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యం..

**పెన్ పవర్ డెస్క్:**ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. మహారాష్ట్ర, ఝార ఖండ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ... ఎగ్జిట్ పోల్స్‌కు ఎలాంటి శాస్త్రీయత లేనప్పటికీ భారీ అంచనాలను సృష్టిస్తున్నాయన్నారు. ఇలాంటి అంచనాలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందన్నారు. ఎగ్జిట్ పోల్స్ విషయంలో మీడియా సహా అందరూ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ముఖ్యంగా, మీడియా సంస్థలకు స్వీయ నియంత్రణ అవసరమని స్పష్టం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌తో తమకు సంబంధం ఉండదని స్పష్టం చేశారు. అయితే శాంపిల్ సైజ్ (సర్వే పరిధి) ఏమిటి? ఎక్కడ చేశారు? ఫలితాలు అందుకు అనుగుణంగా రాకుంటే బాధ్యత ఎవరిది? అనే విషయమై భాగస్వామ్య పక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. అంచనాలు, వాస్తవ ఫలితాల మధ్య అంతరం నిరాశకు దారి తీస్తుందన్నారు.

**ఈవీఎం ట్యాంపరింగ్‌ను తోసిపుచ్చిన రాజీవ్ కుమార్**

ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలను రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా ప్రజలే ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తారన్నారు. ఈవీఎంలు 100 శాతం ఫుల్ ప్రూఫ్‌గా ఉన్నాయని తెలిపారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు నిరాధారమైనవన్నారు.

# ఇలాంటి ఐరన్ ఫెన్సింగ్ ఏ దేశాధ్యక్షుడి ఇంటికీ లేదు

**పెన్ పవర్ డెస్క్:**జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విలాసాల కోసం వందల వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ విలాసాలకు ఖర్చు చేసిన వాటి నిదర్శనాలు ప్రత్యక్షంగా ప్రతిరోజు కనిపిస్తున్నాయని విమర్శించారు. అది తాడేపల్లి ప్యాలెస్ అయినా, రుషికొండ ప్యాలెస్ లోని బాత్ టబ్ లు అయినా... ఇలా ఒకటేమిటి... కబోర్డ్ ల నుంచి మసాజ్ టేబుళ్ల వరకు నిధులు విచ్చలవిడిగా ఖర్చు చేశారని ధ్వజమెత్తారు. “పేదలకు దక్కాల్సిన సొమ్మును ఇష్టానుసారంగా తినేసి... సొంత ఖజానాకు చేర్చుకుని... మిగిలింది తన విలాసాల కోసం ఖర్చు చేశాడు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ భారీ ఎత్తున ఇనుప కంచెను పెట్టుకున్నాడు. ఈ విధంగా ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా, దేశ ప్రధాని అయినా, దేశ అధ్యక్షుడైనా... ప్రపంచంలో ఇలా ఎవరైనా నిర్మించుకున్నారా? తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచె దాదాపు 25%-%30 అడుగులు ఉంటుంది. జగన్ ఇంటి సమీపంలోనే ఎంతో మంది పేదవాళ్లు తమ కష్టంతో రూపాయి రూపాయి కూడబెట్టుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. జగన్ ఈ పేద వాళ్ల మొహం చూడకూడదని ఆ పేద వాళ్ల ఇళ్లను కూల్చేసి రహదారి, చుట్టూ గ్రీనరీ, డిజైనర్ లైట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఆ రోడ్డులోకి ఏ సామాన్యమైన వ్యక్తిని కూడా అనుమతించలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రోడ్డులో ప్రయాణించడానికి సామాన్యులకు అనుమతులిచ్చారు. ది గ్రేట్ వాల్ ఆఫ్ చైనా లాగా... ది గ్రేట్ ఫెన్సింగ్ ఆఫ్ తాడేపల్లి ప్యాలెస్ ని చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ప్రపంచంలో ఎవరూ కూడా ఇంటి చుట్టూ ఇలాంటి ఇనుప కంచెను ఏర్పాటు చేసి ఉండరు. జీఏడీ విడుదల చేసిన అధికార సమాచారం మేరకు ఇనుప కంచె ఏర్పాటుకు 12 కోట్ల 85 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. భద్రత పేరుతో అమరారెడ్డి కాలనీలోని ఇళ్లను రాత్రికి రాత్రే ధ్వంసం చేశారు. దీంతో 318 పేదల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇళ్లు కూల్చే రోజు మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చిపడేశారు. ఇనుప కంచె ఏర్పాటు చేసుకుని లోపల పిల్లిలా ఉండటం సింహం లక్షణమా... ఇది చూస్తే పిల్లి కూడా సిగ్గు పడుతుంది. జగన్ భయం ఖర్చు 12 కోట్ల 85 లక్షల రూపాయలా? గతంలో హిట్లర్ కూడా ఇలానే ఉండేవాడు. రాష్ట్రపతి భవన్ చుట్టూ కూడా ఇలాంటి కంచె లేదు. దేశ అధ్యక్షుడు కంటే జగన్ కు ఏమైనా అధికంగా ముప్పు ఉందా? భారతదేశ రాష్ట్రపతి కంటే జగన్ ఏమైనా వీవీఐపీనా.. ఇలాంటి ఇనుప కంచె దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇంటి చుట్టూ కూడా లేదు. లిబియాలో గడాఫి ప్యాలెస్ చుట్టూ, ఇరాక్ లో సద్దామ్ హుస్సేన్ ప్యాలెస్ చుట్టూ కూడా పెద్ద పెద్ద గోడలు ఉండేవి. ఎవరైతే ప్రజలను అణిచివేసి నియంతలా వ్యవహరిస్తారో వాళ్లకి మాత్రమే ఇనుప కంచెలు ఏర్పాటు చేసుకుంటారు. చంద్రబాబు నాయుడు ఇంట్లో లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రతిరోజు కొన్ని వందల మంది వస్తున్నారు. ఇదీ ప్రజా పరిపాలన అంటే.

ఈ ఇనుప కంచెకే కాకుండా రంగులకు రూ.3 వేల కోట్లు, సర్వే రాళ్లపైనా జగన్ బొమ్మలకు రూ.700 కోట్లు, రుషికొండపై విలాసవంతమైన భవనం నిర్మించుకోవడానికి రూ.600 కోట్లు, సాక్షి దినపత్రికకు యాడ్స్ పేరుతో రూ.500 కోట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపైన జగన్ బొమ్మలకు రూ.13 కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ లో వివిధ రకమైన ఖర్చులకు రూ.15 కోట్లు, ఎగ్ పఫ్ లకు రూ.3 కోట్ల 60 లక్షలు... ఈ విధంగా దాదాపుగా రూ.5000 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు.

కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఫర్నిచర్ ను తిరిగి ఇవ్వమంటే... చెక్కు రాసి ఇస్తా అంటున్నావు... ఫర్నిచర్ తిరిగి ఇవ్వడానికి చెక్కు రాయడం కాదు... ఈ రూ.5000 కోట్లకు చెక్కు రాయి.. స్పీకర్ హెూదాలో అప్పటి ప్రభుత్వం కోడెల శివప్రసాద్ కు ఫర్నిచర్ కేటాయిస్తే దానిపై కూడా బ్లూ మీడియాలో లేనిపోని రాతలు రాసి.. ఆయన్ను దొంగగా చిత్రీకరించి... మనోవేదనకు గురిచేశారు. మా అభిమాన నాయకుడు కోడెల శివప్రసాద్ పై అకారణంగా నిందలు వేసి ఆయన మరణానికి కారకుడివయ్యావు. మరి ఇప్పుడు నువ్వు ప్రజాధనం దుర్వినియోగం చేసి ఖర్చు చేసిన రూ.5000 కోట్ల రూపాయలకు ఏమి సమాధానం చెబుతావు?” అంటూ పట్టాభి ప్రశ్నించారు.

# ఐఏఎస్ లకు చుక్కెదురు...

## డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలు పాటించాలన్న క్యాట్

**పెన్ పవర్ డెస్క్:**తాము ప్రస్తుతం విధులు నిర్వర్తించే చోటే కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన తెలంగాణ, ఏపీ ఐఏఎస్ అధికారులకు చుక్కెదురైంది. వారి పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది. గతంలో ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఆమ్రపాలి, వాణీప్రసాద్, వాకాటి కరుణ... తెలంగాణకు కేటాయించినా ఏపీలో విధులు నిర్వర్తిస్తున్న సృజనను తమ సొంత క్యాడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందిగా ఇటీవల డీవోపీటీ ఆదేశాలు ఇచ్చింది. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ పై నలుగురు ఐఏఎస్ లు క్యాట్ లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని క్యాట్ ను కోరారు. ఈ పిటిషన్లపై క్యాట్ నేడు విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతున్నామని వారు క్యాట్ కు విన్నవించారు. ఈ నెల 16న రిలీవ్ కావాలని డీవోపీటీ ఆదేశాలు ఇచ్చిందని, అయితే, హైకోర్టు ఆదేశాల మేరకు ఐఏఎస్ ల అభ్యర్థనను డీవోపీటీ పరిశీలించాలని న్యాయవాదులు కోరారు. డీవోపీటీ నేరుగా నిర్ణయం తీసుకోకుండా, ఏక సభ్య కమిటీని నియమించిందని, కానీ, ఐఏఎస్ ల కేటాయింపుపై నిర్ణయాధికారం డీవోపీటీకే ఉంటుందని వారు స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఏక సభ్య కమిటీ సిఫారసును డీవోపీటీ ఎలా అమలు చేస్తుందని న్యాయవాదులు ప్రశ్నించారు.

ఏక సభ్య కమిటీ డీవోపీటీకి ఇచ్చిన నివేదికను ఐఏఎస్ లకు ఇవ్వలేదని వారు క్యాట్ దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ నివేదికను ఐఏఎస్ అధికారులకు ఇవ్వకుండానే డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు.

ఈ వాదనలు విన్న క్యాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరదల కారణంగా ఏపీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటప్పుడు ఏపీకి వెళ్లి వరద ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేయాలని లేదా? అని సూటిగా ప్రశ్నించింది. డీవోపీటీ ఏక సభ్య కమిటీని నియమించినప్పుడే ఐఏఎస్ లు ఎందుకు స్పందించలేదని నిలదీసింది. ఎందుకు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయలేదని క్యాట్ ప్రశ్నించింది. ఇలాంటి పరిస్థితుల్లో డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

### వైసీపీ కీలక నేత సజ్జలపై లుక్ అవుట్ నోటీస్..

# ఢిల్లీ విమానాశ్రయంలో అడ్డగింత!

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేసినట్టు తెలిసింది. తాను ఇప్పుడే విదేశాల నుంచి వచ్చానని వారికి వివరించారు. దీంతో ఆయనను ఏపీకి వెళ్లేందుకు అధికారులు అనుమతించినట్టు సమాచారం.అయితే, అప్పటికే హైదరాబాద్ వెళ్లే విమానం టేకాఫ్ కావడంతో మరో విమానం కోసం వేచి చూడాల్సి వచ్చింది. జెత్వానీ కేసులో సజ్జలతోపాటు వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురాంపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేసినట్టు తెలిసింది. కాగా, టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అవినాశ్, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి కూడా నిందితులుగా ఉన్నారు.

# మద్యంపై 2 శాతం సెస్ విధించిన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

సెంటర్లకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది.

దీనికి తోడు, మద్యం కొనుగోళ్లలో చిల్లర సమస్య రాకుండా ప్రివిలేజ్ ఫీజు కింద ఎమ్మార్పీపై రూ. 10 మేర పెంచేలా ప్రభుత్వం సవరణ చేసింది. అంటే... మద్యం బాటిల్ ఎమ్మార్పీ ధర రూ. 150.50గా ఉంటే... దాన్ని రూ. 160 చేసేలా అదనపు ప్రివిలేజ్ ఫీజు ఉంటుంది. ఎమ్మార్పీ ధరల్లో చిల్లర సర్దుబాటు చేస్తూ, రౌండ్ ఫిగర్ ఉండేలా ఈ సవరణ చేశారు.

# అదే జరిగితే టీడీపీ ఇక రెండేళ్లు మాత్రమే అధికారంలో ఉంటుంది

- మొదటి పేజీ తరువాయి

ఎల్లో బ్యాచ్ బాగు కోసమే చంద్రబాబు మద్యం పాలసీని ప్రకటించారని విమర్శించారు. రాష్ట్రంలోని డిస్టిలరీలన్నీ టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే ఉన్నాయని... నాసిరకం మద్యాన్ని తక్కువ ధరకు అమ్ముతారని చెప్పారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా రానున్నాయని కాకాణి అన్నారు. రాబోయే రోజుల్లో లిక్కర్ ను డోర్ డెలివరీ కూడా చేస్తారని చెప్పారు. మద్యం దుకాణాల కేటాయింపుల్లో చంద్రబాబు మూడంచెల విధానాన్ని అమలు చేస్తారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో చంద్రబాబు, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు, గ్రామ స్థాయిలో బెల్ట్ షాపులతో కింది స్థాయి నాయకులు దోచుకుంటారని చెప్పారు.

# ఉచితాలపై సుప్రీంకోర్టులో విచారణ...

## కేంద్రం, ఎన్నికల కమిషన్‌లకు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

చెందిన న్యాయవాది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు ఉచితాలు ఇస్తామని హామీ ఇవ్వకుండా నిరోధించాల్సిందిగా పోల్ ప్యానెల్‌ను ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఉచితాల వల్ల ప్రభుత్వానికి అధిక భారంగా పరిణమిస్తుందని తెలిపారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. అనంతరం కేంద్రంతో పాటు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఇదే అంశంపై పెండింగ్‌లో

ఉన్న పలు కేసులను కూడా ఈ పిటిషన్‌తో కలిపి విచారించాలని న్యాయస్థానం నిర్ణయించింది. ఇక ఎన్నికల సమయంలో ఇచ్చే ఉచిత వాగ్దానాలు ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఉచిత హామీలు ఎన్నికల ప్రక్రియను కూడా దెబ్బతీస్తున్నాయని తెలిపారు.

# ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే పోటీ చేయను

- మొదటి పేజీ తరువాయి

మోసం జరిగినట్టుగానే 2029 ఎన్నికల్లో కూడా మోసం జరుగుతుందని అన్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరిగితేనే స్వచ్ఛమైన ఫలితాలు వస్తాయని చెప్పారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో తీర్పు ఇచ్చింది ప్రజలు కాదని... ఈవీఎంలు తీర్పును వెలువరించాయని శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ విషయాన్ని కౌంటింగ్ పూర్తయిన అరగంటకే ప్రజలు చెప్పారని తెలిపారు. ఈవీఎంలపై ఎంతో మంది అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ... ఎన్నికల సంఘం స్పందించడం లేదని విమర్శించారు. ఈ అంశంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరారు. వచ్చే ఎన్నికలను కూడా ఈవీఎంల ద్వారా నిర్వహిస్తే... ఎన్నికల ఫలితాల కోసం ఎదురు చూడాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని, ఈవీఎంల ద్వారా అప్రజాస్వామిక విధానంలో నాయకులు ఎన్నికవుతుంటారని విమర్శించారు.

# మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఇదే... నవంబర్ 23న ఫలితాలు

- మొదటి పేజీ తరువాయి

కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మహారాష్ట్రలో నవంబర్ 20న, ఝార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న చేపట్టనున్నట్లు తెలిపారు.మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్అక్టోబర్ 22న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్అక్టోబర్ 29 వరకు నామినేషన్ల స్వీకరణనవంబర్ 4 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువునవంబర్ 20న పోలింగ్‌నవంబర్ 23న ఓట్ల లెక్కింపు ఝార్ఖండ్ ఎన్నికల షెడ్యూల్అక్టోబర్ 18న మొదటి దశ, అక్టోబర్ 22న రెండో దశ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్అక్టోబర్ 25 వరకు మొదటి దశ, అక్టోబర్ 29 వరకు రెండో దశ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణఅక్టోబర్ 30 వరకు మొదటి దశ, నవంబర్ 1 వరకు రెండో దశ నామినేషన్ల ఉపసంహరణకు గడువునవంబర్ 13న మొదటి దశ, నవంబర్ 20న రెండో దశ పోలింగ్‌నవంబర్ 23న ఓట్ల లెక్కింపుమహారాష్ట్రలో 288 నియోజకవర్గాలు

ఉన్నాయి. 9.63 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 20.93 లక్షలమంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 1,00,186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఝార్ఖండ్‌లో 81 నియోజకవర్గాలు ఉండగా, 2.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 11.84 లక్షల మంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం

- మొదటి పేజీ తరువాయి

వెల్లడించింది. అటాచ్ చేసిన ఆస్తుల్లో స్థిర, చరాస్తులు ఉన్నాయి.

ఏపీ సీఐడీ కేసు ఆధారంగా స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారంలో ఈడీ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. స్కిల్ డెవలప్ మెంట్ అంశంలో నకిలీ ఇన్ వాయిస్ లతో వస్తువులు కొనుగోలు చేసినట్టు, నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్టు ఈడీ దర్యాప్తులో గుర్తించినట్టు తెలుస్తోంది. డీటీసీఎల్ ఎండీ ఖాన్విల్కర్, సీమెన్స్ మాజీ ఎండీ సుమన్ బోస్, ముకుల్ చంద్ ల ఆస్తులను కూడా అటాచ్ చేసినట్టు సమాచారం.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు



# పైసలిస్తేనే పనులు చేసేది.!

## టిడిపి కార్యకర్తలను కూడా వదలని వీఆర్వోలు

## రూ 10 వేలు ఇస్తేనే పనిచేసేది

## నేను టిడిపి కార్యకర్తను నా బాధ ఎవరికి చెప్పుకోవాలి

## మారని వీఆర్వోల తీరు

## వసూలు చేసిన పైసల లో ఎవరి వాటా ఎంత.?

**పెన్ పవర్, కంభం అక్టోబర్ 15:**

టిడిపి అయినా ఇతర పార్టీలైనా మాకు కావాల్సింది పైసలు .ఇస్తే పనిచేస్తాం లేదంటే నీ ఫైలు ముందు కదలదు. మీరే ఆలోచించుకోండి చేసేది లేక ఎవరికీ చెప్పుకోలేక పైసలకు అలవాటు పడ్డ విఆర్వోలు టిడిపి కార్యకర్తల నుండి రైతులు సామాన్య ప్రజల నుండి పట్టిపీడిస్తున్నారు. కంభం వీఆర్వో గా పని చేస్తూ ఇటీవల కందులాపురం బదిలీపై వెళ్లారు. ఆ వీఆర్వో పనితీరుపై ముందు నుంచి అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కంభం టిడిపి కార్యకర్తగా చురుకుగా పనిచేస్తూ ఓ ఫైల్ విషయం వీఆర్వో సంప్రదించాడు. ముక్కు సూటిగా రూ 10 వేలు ఇస్తేనే పనిచేస్తానని చెప్పడంతో విధి లేని పరిస్థితుల్లో టిడిపి కార్యకర్త పైసల్ సమర్పించు కున్నట్లు సమాచారం. తమ గోడును మరో టిడిపి నాయకుని వద్ద మొరపెట్టుకున్నాడు. అధికార పార్టీ అయినప్పటికీ తమకే ఇంత అన్యాయం జరుగుతుందని ఆలస్యంగా తెలుసుకున్నాడు. సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? రైతుల పరిస్థితి ఏమిటి? ఇలాంటి విఆర్వోలపై చర్యలు ఎందుకు తీసుకొనడం లేదు. ఇతర పనులు నిమిత్తం వచ్చిన అనేకమంది వీరి చేతిలో బలైన వారు ఎంతోమంది ఉన్నారు. దీర్ఘకాలికంగా పనిచేస్తూ తమకేమీ కాదులే అని నిర్భయంగా పైసలు కు అలవాటు పడ్డారు వీఆర్వో తీసుకున్న పైసలు ఎవరికి ఎంత వాటా తేలాల్సి ఉన్నది. అధికారుల తీరు ఇలానే కొనసాగితే రెవెన్యూ కార్యాలయం వెళ్లేందుకు కూడా జంకుతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి అధికారులపై పూర్తిస్థాయి విచారణ జరిపి వెంటనే వేటు వేయాలని ఈ ప్రాంత వాసులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు సైతం వీఆర్వోల తీరుపై భగ్గుమంటున్నారు. పైసలు తీసుకున్న విఆర్ఓ ను వదలమని అతను అవనీతి బయటపెడతామని హెచ్చరిస్తున్నారు.

# ఎక్కడీ సమస్యలు అక్కడే...?

## నామ మాత్రంగా సర్వసభ్య సమావేశం

## దుమ్మా కొట్టిన ఆర్ డబ్ల్యూ యస్,రెవెన్యూ అధికారులు

## ప్రజల సమస్యలు గాలికి వదిలేసిన అధికారులు



**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 15**

పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం చప్పగా సాగింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గత నాలుగైదు సమావేశాల నుండీ అవే సమస్యలు, ఏ శాఖలో మార్పు జరగలేదు. గత సంవత్సరం నుండి ఏ ఒక్క అధికారి సక్రమంగా పనిచేసిన దాఖాల్లేవని ప్రజా ప్రతినిధులు సమావేశంలో ప్రశ్నిస్తున్నారు.అధికారులు మండలంలో సక్రమంగా పని చేసిన ఆనవాలు లేవు. ప్రతి ఆధికారి పాడిందే పాటరా పాసిపళ్ళు దాసుడా అన్న సామెతను బాగ అనుసరిస్తున్నారు.మండలంలో కోకల్లులుగా సమస్యలున్న ఒక్క సమస్యను కూడా పరిష్కరించిన దాఖలాలు లేవు.అన్ని శాఖల కంటే విద్యాశాఖకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తుందే తప్ప ఆచరణలో ఎక్కడా కానరావడం లేదు. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయి.మండలంలో మూడు జిల్లా పరిషత్ పాఠశాలలు, రెండు ఆశ్రమ పాఠశాలలు ఉన్నా ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వేధిస్తుందని ఎంఈఓ శామ్యూల్ జాన్ విన్నవించుకున్నా, ఎవరు పట్టించుకున్న అధికారులు లేరని ఆయన సమావేశంలో వాపోయాడు. ఇలా ఒక్క విద్య శాఖలోనే కాదు ప్రతీ శాఖలోను ఇదే తంతు కొనసాగుతుందని ప్రజా ప్రతినిధులు సమావేశంలో నిలదీశారు.ఇప్పుడొచ్చిన కూటమి ప్రభుత్వమైనా మండలంలో సమస్యలు తీర్చాలని కోరుకుంటున్నారు.

# జిల్లాలో ముమ్మరంగా సహాయక చర్యలు





**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 15**

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా,నగర మేయర్ గంగాడ సుజాతతో కలసి మంగళవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్దప్రాతిపదికన చేపట్టాలని మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తొలుత జిల్లా కలెక్టర్ పోతురాజు కాలును పరిశీలించారు.ఆప్రాంత ప్రజలతో మాట్లాడారు.ఈ ప్రాంతంలో వర్షం నీరు నిల్వకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అనంతరం కొప్పోలు రోడ్డు లోని జర్నలిస్టు కాలనీ 1వ లైను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నిన్నా,ఈరోజు పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో కోస్టల్ మండలాలు ఐదు వున్నాయని ,ఈ ఐదు కోస్టల్ మండలాల్లో 53 హబిటేషన్లు



వున్నాయన్నారు. అందులో పూరి ఇళ్ళను గుర్తించడంతో పాటు 15 పునరావాస కేంద్రాలను గుర్తించామన్నారు. ఇందులో 5 పునరావాస కేంద్రాలను ఇప్పటికే ఓపెన్ చేసిన సోమవారం నుండి ఆప్రాంత ప్రజలకు భోజన వసతులు కల్పించడం జరుగుచున్నదన్నారు. ఒంగోలు,కొత్తపట్నం, నాగులుప్పడపాడు, టంగుటూరు,జరుగుమల్లి, కొండపి మండలాల్లో 75 మి. మీ వర్షపాతం నమోదు అయ్యిందని కలెక్టర్ తెలిపారు. వాగులు,కల్వర్ట్ లలో నీరు వెళ్లేందుకు ఎలాంటి ఆటంకం ఉండకుండా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. వాగులు,వంకల్లో, సైడు కాలువల్లో, అన్నిచోట్ల డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను,పూడికతీత పనులు యుద్దప్రాతిపదికన చేపట్టడం జరుగుచున్నదని కలెక్టర్ వివరించారు.ఆయా ప్రాంతాల్లో విఆర్వోలు,వార్డు అమినిటీ, శానిటేషన్ సెక్రటరీలను నియమించి పనులు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు.అన్నీ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేస్తూ జిల్లా యంత్రాంగం అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట, నగరపాలక సంస్థ కమిషనర్ వేంకటేశ్వర రావు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# గుక్కెడు నీటికోసం వర్షంలో పడి గాపులు కాస్తున్న ప్రజలు

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 15**



గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని చట్రెడ్డి పల్లెలో గత కొన్ని రోజులనుంచి నీటికోసం పడరాని పాట్లు పడుతున్నారు.ఎన్నీసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన చెవిటి వాని చెవిలో శంఖం వూదినట్లు వుండేతప్ప తమ గోడు పట్టించుకోని గుక్కెడు నీళ్లు ఇచ్చి సమస్యను పరిష్కరించాలానే ఆలోచన అధికారులకు లేదని ఆగ్రామస్తులు వాపోతున్నారు.గత వారం రోజులనుంచి నీటి సమస్య ఎక్కువైనదని రెండురోజులనుంచి జోరు వర్షంలో సైతం బిందెలు క్యూలో పెట్టుకొని బిందె నీటి పడిగాపులు గాయాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు కనీసం ట్యాంకర్లనుకుడా పంప లేదని ,కొళాయిల్లో నీరువచ్చినా బురదనీరు వస్తోందని పలితంగా చర్మవ్యాధులు భారినపడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు నీటికోసం ఇక్కట్లు పడుతున్న ప్రజలు నీటి సమస్యను తీర్చాలని కోరుతూ మంగళవారం నాడు గిద్దలూరు నగరపంచాయతీ కార్యాలయం కు మహిళలు చేరుకొని తమ గోడు వెళ్లబుచ్చు కున్నారు ఇప్పటికయినా అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.



# కందుకూరు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

## మాజీ ఎమ్మెల్యే దివి శివరాం





**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 15**

అన్ని రంగాలలో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని మాజీ శాసనసభ్యులు దివి శివరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని హోటల్ ఆదిత్యలో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ దివి శివరాం అధ్యక్షత వహించి మాట్లాడుతూ రామాయపట్నంలో ఉద్యోగ అవకాశాలు, నింజుల్లో ఉద్యోగ అవకాశాలు ,రాళ్లపాడు ప్రాజెక్టు నుండి త్రాగునీరు సాగునీరు, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు, మందులు, గ్రామాలలో రోడ్లు నిర్మాణం, కందుకూరులో ట్రాఫిక్ సమస్య, రైతులకు ఎరువులు, పురుగులు మందు, విత్తనాలు, బ్యాంకుల నుండి ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు లోన్లు, విద్యార్థులకు, నిరుద్యోగ, యువతకు అందవలసిన సౌకర్యాల గురించి ఈ అభివృద్ధి మండల చర్చిస్తుందని అన్నారు. ఈ విషయాలన్నీ మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి, ప్రస్తుతం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు తూమాటి మాధవరావు, కంచర్ల శ్రీకాంత్ లకు తెలిపి వారి సహాయ సహకారంతో ముందుకు కదలాలని ప్రతిపాదించగా సభ్యులు అందరూ వారి అభిప్రాయాలను తెలిపి ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా డాక్టర్ దివి శివరాం, ఉపాధ్యక్షులుగా షేక్ రఫీ, పాలేటి కోటేశ్వరరావు (పికె), కార్యదర్శిగా నేతి మహేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బొక్క వెంకటేశ్వర్లు (బీవీ), బి సురేష్ బాబు, కోశాధికారిగా కాకుమాని మాధవరావు, కమిటీ సభ్యులుగా జాన రాజేంద్ర బాబు, పులిచెర్ల వెంకటసుబ్బారెడ్డి, తోకల వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధులుగా రావులకొలు వెంకటేశ్వర్లు (ఆర్ వి), ముప్పవరపు కిషోర్, శాశ్వత ఆహ్వానితులుగా పోకూరి మాలకొండయ్య, చింతర బోయిన నరేష్ ,షేక్ హుస్సేన్, రేణుమల అయ్యన్న, పొడపాటి శ్రీనివాసరావు, చేతిరాళ్ల గోపాల్, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మాగుంటను కలసిన మండల దేశం నాయకులు











**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 15**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి మంగళవారం నాడు మండల దేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు మాగుంట జన్మదిన సందర్భంగా ఆయనను ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో కలసిన దేశం నాయకులు ఆయనకు శాలువా, పూలదండలతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు మా గుంట ను కలసిన వారిలో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాధవి దంపతులు, గునుపూడి భాస్కర్ సోదరులు మధుసూదన్ రావు, మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు షేక్ ఖాసిం, మాదాల వారి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి నాగరాజు యాదవ్, మండల దేశం పార్టీ మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## బాధితులను తుఫాను పునరావాస కేంద్రానికి తరలించిన ఎస్ఐ అంకమ్మ





**ఉలవపాడు పెన్ పవర్, అక్టోబర్ 15**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడనం కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఉలవపాడు లోని లోతట్టు ప్రాంతమైన తిరుపతికుంట కాలనీ పూర్తిగా జలమయమైనాయి. అక్కడ నివాసముంటున్న యాభై కుటుంబాలు సుమారు 150 మంది ఇబ్బంది పడుతున్న తరుణంలో,ఈ విషయాన్ని తెలుసుకున్న ఉలవపాడు ఎస్సై అంకమ్మ ఆ కాలనీవాసులను పోలీసు వాహనంలో మన్నేటికోట తుఫాను పునరావాస కేంద్రానికి చేర్చారు. ఈ సందర్భంగా వారు ఉలవపాడు ఎస్సై అంకమ్మకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## బేస్తవారిపేట లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే



**బేస్తవారిపేట పెన్ పవర్ అక్టోబర్ 15**

గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా బేస్తవారిపేట బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చ్ పాదర్ గుర్రం జాన్ రంగయ్య ఆద్వర్యంలో మంగళవారం చేతులు శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చర్చ్ పాధర్ జాన్ రంగయ్య మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులతో పాటు ప్రజలు భోజనం చేసేటప్పుడు చేతులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చేతులు కడుగు కడుక్కుని భోజనం చేయడం వల్ల విద్యార్థి విద్యార్థుల పాటు ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చేతులు కడుక్కోకుండా భోజనం, చిరు తిండ్లు తినటం వల్ల బ్యాక్టీరియా ఆరోగ్యానికి చేరి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు తాము గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే నిర్వహిస్తున్నట్లు జాన్ రంగయ్య పేర్కొన్నారు.ఆరోగ్యం శుభ్రమైన చేతుల లోనే ఉన్నది గనుక ఎప్పుడు చేతులు శుభ్రంగా ఉండాలి అన్నారు ఈ కార్యక్రమములో మహిళలు యవతి యువకులు పిల్లలు పాల్గొన్నారు.

## చేతులు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 15**

చేతులు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్ లో మంగళవారం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన అరచేతుల్లో కంటికి కనిపించని క్రిములెన్నో ఉంటాయని, దీనిని నిర్లక్ష్యం చేస్తూ చేతులు శుభ్రం చేసుకోకుండా ఆహారం తింటే ఆరోగ్యానికి హానికరమని, ఆరోగ్యం బాగుండాలంటే క్రమం తప్పకుండా చేతుల్ని శుభ్రం చేసుకోవాలని అన్నారు. పిల్లలకు చేతులు శుభ్రం చేసుకొనే విధానాలపై చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడంతో అంటురోగాల నుంచి నివారించుకోవచ్చన్నారు. ఆహారం తినే ముందు తప్పనిసరిగా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు డెటాల్ సబ్బులు పంపిణి చేశారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది !!

నాడు జరిగిన నష్టాలను అధిగమిస్తూ గ్రామాల అభివృద్ధి -చేయటానికి ఎన్డీయే ప్రభుత్వం కంకణం కట్టుకుంది

*నవంబర్ 14 నుండి 20 వరకు" జరిగే పంచాయతీ వారోత్సవాల్లో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం*

*"పల్లె పండుగ" ప్రగతికి అండగా !! -రాచర్ల పంచాయతీలో రూ. 40 లక్షల రూపాయల, అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తుముల*





**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 15**

గత వైకాపా పాలనలో గ్రామాల అభివృద్ధి కి తిలోదకాలిచ్చారని పంచాయతీ వ్యవస్థ ను నిర్వీర్యం చేసి సర్పంచ్ లను ఉత్సవవిగ్రహాలు గా మార్చారని గ్రామ పంచాయతీ లకు మంజూరైన ఫైనాన్స్ నిధులను సర్పంచులకు తెలీకుండానే దారిమళ్లిస్తున్న వైనం అందరికి తెలిసిందేనని అశోకరెడ్డి పేర్కొన్నారు . నాటి స్మృతులు జ్ఞాపకం వస్తే భయమేస్తుందని, అయితే ప్రజలు 2024 ఎన్నికల్లో వైకాపాకు బుద్ధిచెప్పారని, నేడు కూటమి ప్రభుత్వం తవ్వేకొద్ది నాటి అవినీతి, అక్రమాలు ,వేధింపులు ఒక్కోటిగా వెలుగు చేస్తున్నాయని నాడు రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటినుండి ప్రజా సంక్షేమం , రాష్ట్ర అభివృద్ధి , నూతనంగా పెట్టుబడుల రాబట్టి పారిశ్రామికాభివృద్ధి కి పారదర్శకంగా పనిచేస్తుందని అశోకరెడ్డి పేర్కొన్నారు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే లక్ష్యం తో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పల్లె పండుగ ం ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు రాచర్ల గ్రామ పంచాయతీలో నిర్వహించిన "పంచాయతీ వారోత్సవాల్లో" గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా రాచర్ల గ్రామ పంచాయతీలోని ఫారం గ్రామంలో రూ. 10 లక్షలు, పలుగుంటి పల్లె గ్రామంలో రూ. 10 లక్షలు, రాచర్ల గ్రామంలో రూ. 20 లక్షల రూపాయలు మొత్తం రూ. 40 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన శిలాఫలకానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు ఆయన తన ప్రసంగంకొంసాగిస్తూ రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, నాడు జరిగిన నష్టాలను అధిగమిస్తూ గ్రామాలను అభివృద్ధి చేయటానికి ఎన్డీయే ప్రభుత్వం కంకణం కట్టుకుందని, అందులో భాగంగానే "నవంబర్ 14 నుండి 20 వరకు" జరిగే పంచాయతీ వారోత్సవాల్లో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ వెంకట రామిరెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి పీడీ జోసఫ్ కుమార్, హౌసింగ్ ఏఈ విజయకుమారి, మండల పార్టీ అధ్యక్షులు కటికే



యోగానంద్, జిల్లా నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, షేక్ తాహీర్ బాషా, పంకా మాధవ్, వీరాచారి, యల్లా కృష్ణ, సొంటం కళ్యాణ్ రెడ్డి, వేల్పుల రంగరాజు, మనోహర్, మరియు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## టీటీడీ కళ్యాణ మండపాన్ని నిర్మించే బాధ్యత తీసుకుంటా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి,పెన్ పవర్ అక్టోబర్ :15**

దర్శి పట్టణంలో వైసిపి నిర్లక్ష్యానికి ప్రత్యేకగా అర్దాంతరంగా నిలిపివేసిన టీటీడీ కల్యాణ మండపాన్ని త్వరలో నిర్మాణ పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం వద్ద రామాలయం మాన్య భూమిలో నిర్మాణానికి శిలాఫలకానికి పరిమితం చేసిన ఆ ప్రాంతాన్ని మంగళవారం మన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరిశీలించారు. పట్టణ ప్రజలందరికీ అవసరాలు తీర్చే టిటిడి కళ్యాణ మండపం కార్యరూపం దాల్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు గత వైసిపి పాలకులు దాతల వద్ద దాదాపు 50 లక్షల రూపాయలు వసూలు చేసి రెండు కోట్లతో నిర్మాణానికి శిలాఫలకం వేసి నాలుగేళ్లయిన కనీసం గుణాదులు కూడా తీయలేదు అందుకే మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు సహకారంతో మన జిల్లా మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి గొట్టిపాటి రవికుమార్ గౌరవ ఎంపీ గారైన మా గుంట శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో టిటిడి కళ్యాణ మండపాన్ని దర్శి ప్రజలకు అందుబాటులోకి తెస్తానని ఇందుకు సంబంధించిన కృషి చేస్తానని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి హామీ ఇచ్చారు. వైసీపీ నేతలు నిర్లక్ష్యానికి ఈ కళ్యాణ మండపం నిలువుటద్దంగా నిలుస్తుంది అన్నారు దాతలు దాతృత్వంతో ఇచ్చిన నిధులకు కూడా విలువలేదని గత ప్రభుత్వ పాలన కేవలం ఇద్వాంసాలకు మాత్రమే నడిచిందని ఆమె విమర్శించారు. తక్షణమే ముఖ్యమంత్రివర్యులు అదేవిధంగా ఈరోజు మన జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా నియమితులైన గౌరవనీయులు ఆనం రామనారాయణ రెడ్డి , దేవాదాయ శాఖ మంత్రిగా ఉండడం కూడా మనకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను. మంత్రి ని కూడా కలిసి తక్షణమే టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. ఈ కార్యక్రమం లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ గారు, దర్శి మున్సిపల్ కమీషనర్ మహేష్, ఈఓపీఆర్డీ ఏ. సుధాకర రావు గారు కౌన్సిలర్ వి. సి. రెడ్డి వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఉన్నారు.

## రైతులు సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

**మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్**





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 15**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు మంగళవారం నాడు మండలంలోని సూదనగుంట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ ఆ గ్రామ రైతులతో సమావేశం జరిపి, వ్యవసాయ పరంగా పలు అంశాలపై చర్చించారు అలాగే ఖరీఫ్ 2 0 2 4 పంట జాబితా వివరాలను రైతులకు చదివి వినిపించారు జాబితాలో ఎటువంటి పొరపాట్లు ఉన్నా, సంబంధిత గ్రామ సహాయకుల దృష్టికి తీసుకుని వెళ్లి, పొరపాట్లను సరిదిద్దుకోవాలని వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ సూచించారు అలాగే ఆ గ్రామంలో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలను రైతులకు అందించారు గత రెండు రోజులుగా మండలంలో కురుస్తున్న అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బ తినకుండా ఉండేందుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయాధికారి జైను లాబ్దిన్ వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్దే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

**రాచర్ల మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల**





**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 15**

గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. రాచర్ల మండల ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గోన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. రాచర్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 2.50 కోట్లు మంజూరు చేసి నేడు "పల్లె పండుగ" వారోత్సవాల్లో ప్రారంభించటం జరిగిందన్నారు. అదే విధంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశాన్ని నెరవేర్చి తీరుతామని, పేదలకు, రైతులకు, మహిళా సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ ఈదుల సుజాత, సర్పంచ్ సగినాల రాయలమ్మ, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డిఈ సుబ్బారెడ్డి, సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతికి బాటలు వేస్తాం-మునుపెన్నడూ లేనివిధంగా పంచాయతీలను తీర్చిదిద్దుతాం

## - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్







**పెన్ పవర్ అక్టోబర్ 15, అద్దంకి**

పల్లె ప్రగతికి బాటలు వేసి అత్యుత్తమంగా గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రెండవరోజు నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామంలో జరిగిన పల్లెపండుగ - పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పమిడిపాడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించదలబెట్టిన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వర్షం కురుస్తున్న లెక్క చేయక అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు.కొరిశపాడు మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి దాదాపుగా రూ.11కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీ వాసులు సామాజిక భవనం మరియు మరుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకురాగా త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని,పల్లె ప్రగతికి బాటలు వేసి,మునుపెన్నడూ లేనివిధంగా పంచాయతీలను తీర్చిదిద్దుతామని మంత్రి రవికుమార్ తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా



రాష్ట్రవ్యాప్తంగా 30వేల పనులకు సుమారు 4500 కోట్లతో అభివృద్ధి పనులు కు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.అద్దంకి నియోజకవర్గంలో సుమారు 60 కోట్లకు పైగా నిధులతో గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు, గృహాలు,గోకులం షెడ్లు,పంట కాలువలు,ఫారం ఫాండ్ల పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాల్లో ఒక అభివృద్ధి పని జరగలేదని పేర్కొన్నారు. జగన్ పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు, పారిశుద్ధ్యం వీధిలైట్లు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ఆయన వెల్లడించారు.

**వైసీపీ ప్రభుత్వం సంస్కృతి సంప్రదాయాలను పక్కన పెట్టి గ్రామాలను నాశనం చేసింది.**

పండుగలకు వేదికగా గ్రామాలు ఉండేవని కాని అప్పటి వైసీపీ ప్రభుత్వం సంస్కృతి సంప్రదాయాలను పక్కన పెట్టి గ్రామాలను నాశనం చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో మాత్రమే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

**జగన్ పాలనలో జలజీవన్ మిషన్ ను నిర్వీర్యం**

జగన్ పాలనలో జలజీవన్ మిషన్ ను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆ జలజీవన్ మిషన్ లో కూడా 100 కోట్ల స్కామ్ చేసి పేదలకు మంచినీరు ఇచ్చే విషయంలో కూడా నిధులను దోచుకున్నారన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉండే ప్రాంతాల్లో అభివృద్ధి జరగకుండా చేసిన ఘనత వైసీపీదేనని. కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టి గ్రామాలకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు.తద్వారా గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు కొరిశపాడు మండల టిడిపి,జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన కలెక్టర్

**అతి భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ నిర్ణయం.**



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 15:**

ఈనెల 16వ తేదీ బుధ వారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవ కాశం ఉన్నదని వాతా వరణ శాఖ హెచ్చరించి నందువల్ల ప్రకాశం జిల్లా లోని అంగన్వాడీ కేంద్రా లు, అన్ని యాజమాన్యాల లోని పాఠశాలలు, కాలేజీలకు బుధవారం కూడా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళ వారం తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు కూడా ఇళ్లలో నుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. భారీ వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధమై ఉన్నట్లు చెప్పారు. ఈ ప్రకటనను జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారుల ద్వారా కలెక్టర్ జారీ చేయడం జరిగింది. ప్రకాశం జిల్లాలోని ప్రాంతాలలో ఈ తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ 24 గంటల పాటు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు వెళ్తుం డటంతో ప్రకాశం జిల్లా ప్రజలు ఊపిరి పీల్చు కుంటున్నారు.

## తుఫాను బాధితులకు భోజనం సదుపాయం ఏర్పాటు

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 15**

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో భోజన సదుపాయం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఏర్పాటు చేశారు. కందుకూరు పట్టణంలో తుఫాను నేపథ్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ముఖ్యంగా గడ్డం వారి కష్టాలు 1,2 వార్డ్ లోని యానాది కాలనీ, పుట్ట ప్రాంతాలో ఇళ్లల్లోకి నీరు చేరాయి. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ఆ ప్రాంతంలోని సుమారు 200 మందికి తన సొంత నిధులతో భోజన సదుపాయం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పుట్ట ఏరియా, యానాది సంఘం ప్రజలు వారు శాసనసభ్యులు నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ కే అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, పులి నాగరాజు, వడ్డెల్ల రవిచంద్ర ఇతర నాయకులు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం చిత్రపటానికి ఘన నివాళులు




**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 15**

భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94 వ జయంతి వేడుకలను కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, షేక్ ఖలీల్, షేక్ గౌస్ బాషా, షేక్ నజీర్, షేక్ మాభాష, రెహమాన్, రూబీ, మున్నా, ఆరిఫ్, ఇతర నాయకులు పాల్గొన్నారు




## ఏబీఏపీ నేతృత్వంలో శాశ్వత అన్నదాన భవనం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 15**

అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ( ఏబీఏపీ ) నేతృతంలో అయ్యప్ప స్వామి భక్తుల కోసం సుమారు రూ.1.5 కోట్ల వ్యయంతో శాశ్వత అన్నదాన భవనాన్ని నిర్మించనున్నట్లు ఏబిఏపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ శంకరాచారి తెలిపారు. ఈ సందర్భంగా ఏబీఏపీ జాతీయ అధ్యక్షులు కే అయ్యప్ప దాస్ నేతృతంలో డైమండ్ పార్క్ సమీపంలోని శ్రీశంకర్ మఠంలో కరపత్రికలను విడుదల చేసినట్లు శంకరాచారి తెలిపారు. ఏబీవీపీ జాతీయ విభాగం వారి అదేశాలను ననుసరించి ఏబీఏపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా భాధ్యతలు నిర్వహిస్తున్న కనిగిరి పట్టణ నివాసి సిహెచ్ శంకరచారి గురుస్వామిని ఈశాశ్వత ఉచిత అన్నదాన కార్యక్రమ నిర్వహణధికారిగా నియామక ఉత్తర్వులు జారీచేసింది. శబరిమలకు యాత్ర దీక్షలో వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు కార్తీకమాస మొదటి రోజు నుండి అనగా వచ్చే నెల 4 నుండి శబరిమల దేవస్థాన క్యాలెండర్ ప్రకారం దేవాలయం తెరిచివున్న అన్ని దినములలో ఉచిత నివాస వసతి, వాహన పార్కింగ్, ఉదయం, సాయంత్రం అల్పా హారం, మధ్యాహ్నం అన్నప్రసాదం అందిచాలని శుభస్ఫూర్తితో ఏబీఏపీ సభ్యుల ఆర్థిక సహాయ సహకారాలతో ఎరుమెలి నుండి శబరిమలకు వెళ్లే దారిలో గల నీలక్కల్ కు 5 కిలోమీటర్ల దూరంలో నారాయణ్ తోడు అను ప్రాంతంలో ఏబిఏపీ ఆధ్వర్యంలో శాశ్వత అన్నదాన మందిరం కోటి న్నర రూ పాయలతో వ్యయం తో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోజాతీయ కార్యదర్శి రుద్రకోటేశ్వర రావు, కేరళ మూర్తి గురుస్వామి, ఎన్ఈసి సభ్యులు పిట్టా శ్రీహరి, ప్రవీణ్ నంబూద్రి విశాఖ నాగార్జున గురుస్వామి, శంకర మఠం ట్రస్ట్ సెక్రటరీ శబరిమల ఇన్ఫ్మేషన్ సెంటర్ విశాఖ ఆఫీసు ఇన్చార్జి సతీష్, వివిధ జిల్లాల జాతీయ సభ్యులు, సీనియర్ గురుస్వాములు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా ఇన్ఛార్జ్ మంత్రిగా ఆనం



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 15:**

ప్రకాశం జిల్లా ఇన్ఛార్జ్ మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇకపై ఆయన ప్రకాశం జిల్లాకు ఇన్ఛార్జ్ మంత్రిగానూ వ్యవహరిస్తారు. ఇందులో భాగంగా జిల్లాలో జరిగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆనం పర్య వేక్షిస్తారు.

## విశాఖ జిల్లా ఇన్ఛార్జ్ మంత్రిగా బాల వీరాంజనేయ స్వామి



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 15:**

విశాఖ జిల్లా ఇన్ఛార్జ్ మంత్రిగా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా కొండేపి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇకపై ఆయన విశాఖ జిల్లాకు ఇన్ఛార్జ్ మంత్రిగానూ వ్యవహరిస్తారు. ఇందులో భాగంగా జిల్లాలో జరిగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను డోలా పర్య వేక్షిస్తారు.

## వైసీపీ కార్యకర్తలతో సమావేశమైన బుర్రా



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 15**

పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గం లోని వివిధ మండలాల నుంచి వచ్చిన వైసీపీ కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల మీద పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, పరిటాల వీరాస్వామి, అత్తంటి వసంతరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన కలెక్టర్

**అతి భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ నిర్ణయం**

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 15**

ఈనెల 16వ తేదీ బుధవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరించి నందువల్ల నెల్లూరు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలు, కాలేజీలకు బుధవారం కూడా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ మంగళవారం తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు కూడా ఇళ్లలో నుంచి బయటకు రావద్దని ఆయన సూచించారు. భారీ వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధమై ఉన్నట్లు చెప్పారు.



# పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ దాకా "డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం"...

### జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 15**

ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు. యువతకు మార్గ నిర్దేశకుడు. జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశభక్తుడు. అంతరిక్ష శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి "డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం"....సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాడంబరుడు, క్షిపణి పితామహుడు, భారతదేశ రక్షణ రంగాన్ని అగ్ర పథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి. రాష్ట్రపతి పదవికి వన్నెతెచ్చిన మహనీయుడు" కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అంటూ భారతీయ యువతను తట్టి లేపిన మహా పురుషుడు. శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశ ప్రతిష్టను ఇనుమటింపజేసి, భారత రక్షణ రంగ బలోపేతానికి కృషిచేసిన ఆధునిక క్షిపణి పితామహుడు "డాక్టర్ఏపీజే అబ్దుల్ కలాం".యని జనవిజ్ఞాన వేధిక రాస్తానాయకుడు పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు మంగళవారం నాడు స్థానిక జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో జరిగిన డాక్టర్ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగిచారు. శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలు చేసిన కలాం1969లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ఎస్. ఎల్. వి -3) తయారీలో పనిచేసారు. 1980 జూలైలో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా చేర్చింది. ఎస్. ఎల్. వి -3పరీక్ష విజయం తరువాత తనను కలవాల్సిందిగా ఇందిరాగాంధీ సతీశ్ ధావన్ ను పిలిచినప్పుడు, ఆయనతో పాటు వెళ్ళిన వారిలో అబ్దుల్ కలామ్ కూడా ఒకరన్నారు. అయితే మొదట ఈ ఆహ్వానం వచ్చినప్పుడు కలామ్ భయపడ్డారు. 'నాకు బూట్లు లేవు, కేవలం చెప్పులు మాత్రమే ఉన్నాయి. ఎలా రావాలని..?' అని సతీశ్ ధావన్ ను అడగగా.. ఆయన 'మీరు ఇప్పటికే విజయాన్ని ధరించి ఉన్నారు., కాబట్టి ఎటువంటి సందేహాలు పెట్టుకోకుండా వచ్చేయండి' అని అన్నాడు.ఇస్రోలో పనిచేయడం తన జీవితంలో అతిపెద్ద విజయాల్లో ఒకటిగా పేర్కొన్నారన్నారు. అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ తమిళనాడు



రాష్ట్రంలోని రామేశ్వరంలో 1931, అక్టోబరు 15 న జన్మించారు. తండ్రి జైనులబ్దీన్, పడవ యజమాని. తల్లి ఆషియమ్మ గృహిణి. పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాల కోసం కలామ్ చిన్న వయసు లోనే పని చేయడం ప్రారంభించారని. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, తన తండ్రికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి వార్తా పత్రికలు పంపిణీ చేసేవారన్నారు. పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవటానికి తపన పడేవారని. ఎక్కువ సమయం కష్టపడేవా రన్నారు. రామనాథపురం స్క్వార్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్ లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక, కలామ్ తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో చేరి, 1954 లో భౌతికశాస్త్రంలో పట్టా పొందారన్నారు. అప్పట్లో ఈ కళాశాల మద్రాస్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థగా ఉండేదని. ఈ కోర్సుపై అతనికి కోర్సు పూర్తి అయ్యేవరకు మక్కువ కలగలేదు. నాలుగు సంవత్సరాలు ఈ కోర్సు చదివినందుకు తరువాత చింతించారని. 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజనీరింగులో చేరారన్నారు. కలామ్ సీనియర్ తరగతి ప్రాజెక్ట్ పనిచేస్తుండగా, పురోగతి లేకపోవడంతో డీన్ అసంతృప్తి చెంది ప్రాజెక్ట్ తదుపరి మూడు రోజుల్లో పూర్తి చేయకపోతే తన ఉపకారవేతనం రద్దుచేస్తాను అని బెదిరించారని. ఇచ్చిన గడువులో కష్టపడి పని పూర్తిచేసి డీన్ యొక్క మెప్పు పొందారు. భారత దేశం అనేక క్షిపణులను విజయవంతంగా ప్రయోగించడంలో కలాం విశేష కృషి చేశారు.



అందుకే ఆయనను మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారన్నారు. కలామ్ రాజకీయంగా భారత దేశం అంతర్జాతీయ సంబంధాలలో మరింత దృఢమైన నిర్ణయాలు తీసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని కోరుకున్నారని. తాను సుదీర్ఘ కాలం కృషి చేసి అభివృద్ధి చేసిన అణ్వాయుధ కార్యక్రమం, కాబోయే ప్రపంచ ప్రబల శక్తిగా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసే సాధనాల్లో ఒకటిగా అతను భావించారన్నారు. అతను భారత దేశపు యువతను వెన్ను తట్టి ప్రోత్సహించే ఉద్దేశంతో పాఠకుల్ని ఉత్తేజితుల్ని చేసే తన ఆత్మ కథ వింగ్స్ ఆఫ్ ఫైర్ లాంటి పుస్తకాలు అనేకం వ్రాశారన్నారు.ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం.2015 జులై 27న ఆయన తుదిశ్వాస విడిచారని.కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అని కలాం ఎప్పుడూ చెబుతుండేవారు.

## అబ్దుల్ కలాం మార్గదర్శకుడు

### మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆద్వర్యంలో జయంతివేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 15**

కలలుకనండి ఆకలలు నిజం చేసుకునేందుకు శ్రమించండి అంటు యువతరాన్ని వెన్నూతట్టి ప్రోత్సహించిన అబ్దుల్ కలాం అందరికి ఆదర్శమని,ఆయన ఒక గీటురాయని మైనార్టి హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ ఆధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ అన్నారు.మంగళవారం ఏ పీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు యస్ యమ్ డి ఫారూక్ షీబ్లి ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతదేశ ఆణిముత్యం, ప్రముఖ శాస్త్రవేత్త , రచయిత,భారత రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ముస్లిం దిగ్గజం దేశం గర్వించదగ్గ మనిషి ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు. ఆయన జయంతి పురస్కరించుకొని స్దానిక ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు బ్రెడ్, బిస్కెట్లు పంపిణి చేసారు. అబ్దుల్ కలాం ఆశయాలను సిద్ధాంతాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యులు సి హెచ్ వి నాగభూషణం, మౌలానా హిదాయి తుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, అమిన్షా హజాత్, సయ్యద్ కరీం భాష, షేక్ బాషా, షేక్ సుభాని, షేక్ నాజ్ భాష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంటవాని పల్లె యడవల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





**పెద్దదోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 15**

మండలం లోని యడవల్లి, గంటవాని పల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామం లలో సాగు చేసిన ప్రత్తి, మిరప పంటలను సందర్శించి గత రెండు రోజుల నుండి అకాల వర్షలకు పంట లలో కాలువల ద్వారా నీటిని తీసివేసి ఎకరానికి 20 కేజీ ల యూరియా, 10 కేజీ ల పోటాష్ ఎరువులను పై పాటుగా వేయాలని తెలిపారు. అలాగే ఏ. పి. సి. యన్. ఎఫ్ ద్వారా వేప గింజల కాషాయం ప్రయోగత్మాకంగా చేపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపి మండల పార్టీ కన్వీనర్ ఏరువా..మల్లికార్జున రెడ్డి, గ్రామ రైతులు, ఏ. పి. సి. యన్. ఎఫ్ సిబ్బంది, గ్రామ ఉద్యన సహాయకులు పి. సంధ్యా బాయి పాల్గొన్నారు.

## కాట్రగుంట,గరిమినపెంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 15

రైతాంగం సకాలంలో పంటను ఆశించే తెగుళ్ళు మరియు పురుగులకు సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించే విధంగా కృషి చెయ్యాలని వ్యవసాయ అధికారి ప్రసన్న రంగ లక్ష్మి అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం కాట్రగుంట మరియు గరిమనపెంట రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గ్రామంలోని పంటలను రైతులతో కలిసి పరిశీలించారు.కంది,మినుము,బొబ్బర,వరి సాగు చేసిన రైతలకు పలు రకాల విషయాలను ఈ సందర్భంగా వివరించారు.ప్రస్తుతం అధిక వర్షాలు పడుతున్న నేపథ్యంలో పొలంలో నీరు మొత్తం తీసేసి తగిన మోతాదులో అవసరమైన మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు.మరి ముఖ్యంగా మినుము,బొబ్బర వేసే రైతులు తప్పకుండా విత్తన శుద్ధి చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజి నాయక్,విఏఏ శిరీష మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల నిశ్చితార్ధం

**సూర్యశ్రీ ట్రష్టు వారే పెళ్ళి పెద్దలు**
**ఈనెల 18న ఒకటి కానున్న 4 జంటలు**
**త్వరలో మోగనున్న బ్యాండ్ బాజా**
**మంచి మనసుల నిశ్చయ తాంబూలం**
**ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన వేడుక**







**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 15**

సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆశ్రమం పొందుతున్న నలుగురు దివ్యాంగుల జంటలకు మంగళవారం నిశ్చితార్థ కార్యక్రమం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు పెద్దలుగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ.సుబ్బారావు,రాజేశ్వరి దంపతులు నూతన వస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ సతీమణి సవిత. కొమ్మి రమణయ్య రాజేశ్వరి దంపతులు. మండవ లావణ్య తమ్మిశెట్టి రమాదేవి. జనసేన శ్రీనివాసరావు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.నిరుపేదలైన ఈ జంటలకు త్వరలో బ్యాండ్ బాజా మోగముంది.అన్ని తామై పెళ్ళికి ముందు జరగవలసిన అన్ని కార్యక్రమాలు మిగతా వారి లాగానే ఏర్పాటు చేస్తామని ఈనెల 18వ తారీఖున వీరి పెళ్లి ఘనంగా నిర్వహిస్తామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.సూర్యశ్రీ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష షహనాజ్ దంపతులు మాట్లాడుతూ రెండు మంచి మనసులు ఒకటవుతున్న వేళ, నిశ్చయ తాంబూలం ఇవ్వటం సంతోషం అని అన్నారు.దివ్యాంగుల పెళ్లిళ్లు చేయటం బాధ్యతగా బావిస్తూ,ఈ నెల 18 వ తేదిన పెళ్ళి పీటలు ఎక్కబోతున్న నాలుగు జంటలను పెద్దలు ఆశీర్వదించారన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు



**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 15**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం పుల్లలచెరువు, యర్రగొండపాలెం, వినుకొండ రోడ్డు కూడలిలో ఎస్సై సంపత్ కుమార్ వాహనాల తనిఖీలు నిర్వహించారు.నాటుసారా,మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు పుల్లల చెరువు పోలీస్‌స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రోడ్డు మార్గాలు, ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్‌కు ఘన నివాళి

### ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దు ల్ కలామ్ 92వ జయంతి వేడుకలు



**చీరాల, అక్టోబర్ 15,పెన్ పవర్**

భారత మాజీ రాష్ట్ర పతి, భారతరత్న, దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ 92వ జయంతి సందర్భంగా, మంగళ వారం చీరాల కస్తూరి బా బాలికోన్నత పాఠశాలలోని, కలామ్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ సేవా సమితి ప్రతినిధు లు మాట్లాడుతూ, విద్యారం గంలో మాజీ రాష్ట్రపతి అబ్దు ల్‌కలామ్ చేసిన సేవలను పుర స్కరించుకుని,ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 న, ప్రపంచ విద్యా ర్థుల దినోత్సవాన్ని జరుపుకోవ డం గర్వ కారణం అన్నారు. భా రతదేశ క్షిపణి పితా మహుడు గా పేరొంది, భారతదేశ 11వ రాష్ట్రపతిగా, రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థతో, నలభై సంవత్సరాలకు పైగా, గడిపిన మహనీయుడన్నారు.విద్యార్థులను, సమాజంలో విప్లవాత్మ కంగామార్చే భవిష్యత్తు నాయ కులుగా చూశారని, కలాం తన మాటలు, చేతలలో విద్య యొ క్క విలువను నిరంతరం నొక్కి చెప్పారన్నారు. లక్ష్యాలను నిర్దే శించుకోవడానికి,వాటిని సాధిం చడానికి, కృషి చేయడానికి, వి ద్యార్థులను ప్రేరేపించారని,నేటి విద్యార్థి లోకానికి వారు ఆదర్శ ప్రాయుడయ్యాడన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తవ్వా కృష్ణమోహ న్ రావు, చుండూరి కృష్ణమూ ర్తి, పవని భాను చంద్ర మూర్తి, దాసరి ఇమ్మానుయేల్, సర్వి శెట్టి సుబ్బారామయ్య, కొత్త వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 15:**

రహదారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం కర్లపాలెం గణపవరం రోడ్డులోను, ఎంవి రాజుపాలెంలోను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 60 లక్షలతో నిర్మించనున్న సీ సి రోడ్డు నిర్మాణ పనులకు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పల్లెలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 13423 గ్రామాలలో 4500 కోట్లతో 30 వేల పనులను చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో రహదారుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మాదిరిగానే ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని అందులో భాగంగానే రహదారులను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఎన్ ఆర్ జి ఎస్ పిడి విజయలక్ష్మి, ఏపిడి సువార్త, డిపిఆర్ఓ జె.హరిరమకృష్ణ ,తహశీల్దార్ సుందరమ్మ ,ఎంపీడీఓ ఏ. శ్రీనివాసరావు, ఈ ఓ పి ఆర్ డి వి వి శ్రీనివాసు, పంచాయతీ రాజ్ ఏ ఈ రమేష్ బాబు,కార్యదర్శి సునీత ,ఏ పి ఓ మహేష్, మాజీ జడ్పీటీసీ గంపుల కన్నయ్య ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,షేక్ బాష,చిలకల సురేంద్ర, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాలులో శనగ విత్తనాలు కు రిజిస్ట్రేషన్

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 15**

గిద్దలూరు మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాలు లో మంగళవారం నుంచి శనగ విత్తనాలు కు రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి తెలి పారు. గిద్దలూరు రైతు సేవా కేంద్రం లో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. జాజి-11 రకం పూర్తి ఖరీదు (క్వింటా) రూ. 9400/- సబ్సిడీ రూ. 2350/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 7050/- కె ఏకే -2 రకం పూర్తి ఖరీదు (క్వింటా) రూ. 12100/- సబ్సిడీ రూ. 3025/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 9075/- అని తెలిపారు. ఇప్పటి వరకు జేజి-11 రకం 743 క్వింటాలు కె ఏ కె-2 రకం 1258 క్వింటాలు శనగ విత్తనాలు గిద్దలూరు మండలం కి కేటాయించారన్నారు. శనగ విత్తనాలు కావాల్సిన రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది ని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలిపారు. ఈ సంవత్సరం గిద్దలూరు మండలంలోని సుమారు 4500 ఎకరాల్లో శనగ పంట సాగు చేయవచ్చని తెలిపారు.



# గ్రామాల అభివృద్ధి కోసం పల్లె పండగ కార్యక్రమం -ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి









**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబర్ 15**

పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి మండలంలోని బివి పురం గ్రామం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డీ అధికారులతో కలిసి పాల్గొన్నారు. గ్రామసభల్లో తీర్మానించిన రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులతో సిపి రోడ్లు, డ్రెయినేజీలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలోని ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించలని అధికార్లుకు ఆదేశాలు జారీ చేసారు. అనంతరం బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. పల్లె పండగ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కలిపి ఆరు కోట్లు రూపాయలు మంజూరు చెయ్యడం జరిగిందని, అందులో భాగంగా శ్రీకాళహస్తి మండలంలోని 24 పంచాయతీలకు రెండు కోట్ల రూపాయలు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బి.వి పురం గ్రామం నందు 10లక్షల రూపాయలతో సిసి రోడ్ల పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధి దిశగా నేడు పల్లె పండుగలు నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలో నిధులు కొరత ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కృషితో కేంద్ర ప్రభుత్వం గ్రామ అభివృద్ధికై నిధులు మంజూరు చేయడంపై ప్రధాని నరేంద్ర మోదికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు శ్రీకాళహస్తి మండలం లోని గ్రామాల అభివృద్ధికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలోని సమస్యలు పరిష్కరించే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తుందని కుటమి ప్రభుత్వంలో ఎవరికి ఎటువంటి సమస్యలు లేకుండా ప్రజలు సుభిక్షంగా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలని ఆదుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఆర్డిఓ భానుప్రకాష్ రెడ్డి, శ్రీ కాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, తిరుపతి పార్లమెంటు యువత అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్, తాటిపర్తి చెంచు రెడ్డి,తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి,మండల అధికారులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కోతకు గురవుతున్న పూడి, పెన్నలపాడు ఆర్&బి రోడ్డు

### అధికారుల నిర్లక్ష్యమే అంటున్న గ్రామస్తులు



**తొట్టంబేడు - పెన్‌పవర్, అక్టోబర్ ,15**

తొట్టంబేడు మండలంలోని శ్రీకాళహస్తి నుండి పూడి పెన్నలపాడు కు వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు వర్షాకాలం కోతకు గురవుతున్నది. ఇటుక బట్టిల వ్యాపారస్తులు స్వలాభం కోసం పచ్చని పంట పొలాల నుంచి సుమారు 10 అడుగుల లోతు మేర అక్రమంగా మట్టిని తరలించడం వలన వర్షాకాలం రోడ్డుకు ఇరువైపులా కోతకు గురవుతూ ఉన్నది.ఈ విషయమై గ్రామస్తులు పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పలు మార్లు వార్తా పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మీ మీ ఇంటి ముంగిట్లో వర్షపునీరు నిలువ లేకుండా చూసుకోండి : సర్పంచ్ మోహనప్రియ



**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 15**

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు కలిసి ప్రజల సమస్యలు తెలుసుకొనుటక మంగళవారం గ్రామంలో పర్యటించారు. వీధులలో వర్షపు నీరు నిల్వ ఉండుట గమనించి వెంటనే పారిశుధ్య కార్మికులచే వర్షపు నీరు వెళ్లుటకు దారులు సుగమం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తుపాన్ కారణంగా ఎవ్వరికి ఏ ఇబ్బంది కలిగినా వెంటనే తెలియపరచాలని కోరారు. ఇంకనూ మీ మీ ముంగిట్లో వర్షపునీరు నిలువ లేకుండా చూసుకోవాలని తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి చంద్రకళ సచివాలయ సిబ్బంది తెదేపా కమిటీ అధ్యక్షులు రమేష్ యాదవ్ తెదేపా నాయకులు వీరరాఘవులు,కేశవులు యాదవ్ సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు

### పునరావాస కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ జి శ్రావణ్ కుమార్






**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 15**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల గత 2 రోజుల నుండి కావలి పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలైన శివరామ సుబ్బయ్య కాలనీ, ముసునూరు మర్రిచెట్టు సంఘం , మందాటి చెరువు, తదితర ప్రాంతాలలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ వారి సిబ్బందితో కలిసి పర్యటించారు. అనంతరం అక్కడ నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అనంతరం ముసునూరు,మర్రిచెట్టు సంగం లోని జడ్పీ హైస్కూల్, రామ్మూర్తిపేట లోని మున్సిపల్ స్కూల్, వైకుంటపురం లోని ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఏర్పాటు చేసిన భోజనం, త్రాగునీరు, మెడికల్ క్యాంప్, ఇతర వస్తువులను ఆయన పరిశీలించారు.

## తుఫాను ప్రభావం వల్ల లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సిఐ శ్రీనివాసరావు

**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 15**

తుఫాను ప్రభావంతో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు కావలి పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ సంగం,చెరువు కట్ట సంఘం, శివరామ సుబ్బయ్య కాలనీ, సుజాతనగర్, తదితర లోతట్టు ప్రాంతాలలో మంగళవారం రెండవ పట్టణ సీఐ కె శ్రీనివాసరావు వారి సిబ్బందితో కలిసి పర్యటించారు. అనంతరం అక్కడ నివసించే ప్రజలతో మాట్లాడి తుఫాను ప్రభావం వల్ల కలిగే ఇబ్బందులపై తగు సూచనలు సలహాలు తెలియజేశారు. అనంతరం అక్కడ నివసించే ప్రజలకు భోజనం ప్యాకెట్లు,మంచినీరు అందజేశారు.





# శివయ్య నిబంధనలు ఆ అధికారికి వర్తించవా...?

### ఆలయంలో పెళ్లిరోజు వేడుకలు...

### బంధువులకు రాచ మర్యాదలు....




**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 15**

రాత్రి కలలో వచ్చినవి ఉదయం అమలుచేసే అధికారులు శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉన్నారు. అవకాశాలు, సాధ్యా సాధ్యాలను పరిశీలించకుండా ఎవరినీ సంప్రదించకుండా తోచినట్లుగా వ్యవహరిస్తున్నారు. సంప్రదాయం పేరుతో భక్తులకు నిబంధనలు పెడుతున్నారు. ఆలయ ఆదాయానికి తూట్లు పొడుస్తున్నారు. స్వ కార్యం అయితే మాత్రం ఎటువంటి నిబంధనలు వర్తించవు. ఎవరు అడ్డు చెప్పడానికి వీలు లేదు. ఆదివారం ఆలయ అధికారి ఒకరికి పెళ్లిరోజు కావడంతో అంతా హడావుడిగా మారిపోయింది. ఆయనకు సంబంధించిన బంధువులు, స్నేహితులు సుమారు 25 మంది రావడంతో ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. అందరికీ ప్రత్యేక దర్శనం కూడా జరిగింది. అతిథి గృహంలో ప్రత్యేక గదులను కేటాయించారు. సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేయించారు. స్థానికులు కూడా టికెట్లు కొన్ని సాధారణ క్యూ లైన్లో వెళ్లాలని నిబంధన పెట్టిన అధికారులు తమ బంధు వర్గానికి రాచ మర్యాదలు చేయడం ఎంతవరకు సమంజసమో దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉంది.

# పొగాకు రహిత పాఠశాలగా ఊరందూరు ఉన్నత పాఠశాల ప్రకటన

### - ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి వెల్లడి




**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 15.**

ఊరందూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి గ్రామంలోని ప్రతి దుకాణాన్ని సందర్శించినారు. 18 సంవత్సరాలలోపు వారికి మరియు విద్యార్థులకు పొగాకు సంబంధ ఉత్పత్తులను విక్రయించకూడదని, గుట్కాలు, సిగరెట్లు, బీడీలు, పాన్ పరాగ్ వంటివి పాఠశాలకు 200 మీటర్ల దూరంలో అమ్మ రాదని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మాదకద్రవ్యాలకు, మత్తు పానీయాలకు విద్యార్థులను దూరంగా ఉంచేలా కృషి చేయాలని తెలియజేశారు. విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో వాటిని విక్రయించకుండా ఉండాలని సూచించడం జరిగింది. ప్రతి దుకాణదారికి నోటీసు అందించడం జరిగినది. అలా విక్రయించినట్లు తెలిస్తే ప్రభుత్వానికి తెలియజేయునట్లు వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి తెలియజేశారు. దుకాణదారులందరూ కూడా దీనిపై సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సురేష్, శాంతి, మురళి, రమేష్ రెడ్డి, సుమతి, రజియా, మురళి, శ్రీనివాసులు, మల్లికార్జున మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఎస్వీయూ డిగ్రీ నాల్గవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ఎమ్.వి.ఆర్ విద్యార్థుల విజయం



**పలమనేరు అక్టోబరు 15,(పెన్ పవర్):**

గంగవరం మండలం లోని ఎమ్.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు శ్రీవెంకటేశ్వర యూనివర్శిటి ఇటీవల విడుదల చేసిన డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చూపినట్లు మంగళవారం కళాశాల కరస్పాండెంట్ ఎమ్.వి.ఆర్.రెడ్డి తెలిపారు. బీబీఏ గ్రూప్ నందు కె.హారిక-9.52, ఈ.మధురవాణి - 9.20, ఎస్.హర్షిత - 90.17,ఎ.అజయ్ కుమార్-9.11, బీకాం గ్రూప్ నందు బి.రోహిణి - 9.34, డి.రాజేష్ -9.01, ఎస్.ముష్కాన్ భాను 9.00, బిఎస్సీ గ్రూప్ నందు వై.పావని-9.20, ఎం.అర్చన -9.10,పి.హాసిని -9.06 పాయింట్లు సాధించారన్నారు. అదేవిధంగా 97శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ లక్ష్మీసుధ అభినందించారు. ఈ విజయానికి కారణమైన ఆధ్యాపక బృందాన్ని కళాశాల యాజమాన్యం ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా శ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామివారి గంధ మహోత్సవం

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 15**

గిద్దలూరు మండలం కొండపేట గ్రామం నందు వెలసిన శ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామీ32 వ ఊరుసుమహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా సోమవారం రాత్రి గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించారు మేళ తాళాలు పకీర్ల డప్పు వాయిద్యాలతో స్వామి వారి గంధం అశ్వం పై ఉంచి పురవీధుల గుండావూరేగింపుగా దర్గాను చేర్చి ముజావర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈకార్యక్రమంలో గిద్దలూరు పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు కుల మతాలకు అతీతంగా పాల్గొని ఉరుసు మహోత్సవమును తిలకించారు.



# సోమవారి పేట గ్రామంలో పొలం పిలుస్తుంది

### వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ



**బెస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 15:**
బేస్తవారిపేట మండలంలోని సోమవారిపేట మరియు బేస్తవారిపేట గ్రామాలలో మండల వ్యవసాయాదికారిణి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారి పేట గ్రామంలో కంది పంటను పరిశీలించారు. కంది లో కలుపు ను అంతర కృషి చేయటం ద్వారా నివారించుకోవచ్చు అని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా ఖరీఫ్ 2024 పంట నమోదు చేసినటువంటి జాబితాను గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతుల ముందు చదివి వినిపించడం జరిగినది. మండల ఉద్యాన విస్తరణ అధికారి శేషగిరి మాట్లాడుతూ డ్రిప్ మరియు స్ప్రింక్లర్ లు 90 శాతం సబ్సిడీ పై అందిస్తున్నట్లు తెలియపరిచారు. డ్రిప్పు మరియు స్పింక్లర్ పైపులు అవసరమైన రైతులు గ్రామ సచివాలయంలోని సంప్రదించి ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పట్టు పరిశ్రమ ఫీల్డ్ అసిస్టెంట్ డి వి శివ రామయ్య మాట్లాడుతూ మల్బరీ షెడ్ కి ఫుల్ కాస్ట్ 4,50,000 కు గాను, 3,50,000 సబ్సిడీ ఒసీ, బిసిలకు ఎస్సి మరియు ఎస్టి రైతులకు 4,05,000 శాతం సబ్సిడీ ఉందని రైతులు తమకు అవసరమైన రైతులు తనక ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ, మండల ఉద్యాన విస్తరణ అధికారి గారు శేషగిరి గారు, పట్టు పరిశ్రమ శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవసాయ సహాయకులు రెడ్డి సుజాత మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# డియస్పి శ్రీధర్ కు జాతీయ రక్తదాన దినోత్సవ పురస్కారం

### అందజేసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు



**కావలి: పెన్ పవర్ అక్టోబర్15**
కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్ కు జిల్లా స్థాయి జాతీయ రక్తదాన దినోత్సవ పురస్కారాన్ని కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు మంగళవారం అందజేశారు. జాతీయ రక్తదాన దినోత్సవాల సందర్భంగా ఇటీవల జిల్లా స్థాయిలో అత్యధికంగా రక్తదాతలను సమీకరించిన మోటివేటర్లకు పురస్కారాలను అందజేశారు. గత పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్బంగా అత్యధిక సంఖ్యతో రక్తదాన శిబిరం నిర్వహించిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ వారు పురస్కారానికి ఎంపిక అయ్యారు. కానీ కావలి డియస్పి శ్రీధర్ తిరుమల బ్రహ్మోత్సవాల ప్రత్యేక విధులలో భాగంగా అందుబాటులో లేనందున ఆ కార్యక్రమానికి రాలేకపోయారు. తిరిగి కావలికి వచ్చిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్ కు కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు జిల్లా శాఖ తరపున ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ తాను రాయలసీమ లో పనిచేసే సమయంలో రక్తదాతలతో, రక్తదాన ఉద్యమంతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం వరుసగా 7 సంవత్సరాలు రాష్ట్రస్థాయిలో, రక్తదాతల సమీకరణంలో ప్రథమ స్థానం సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, బియస్ ప్రసాద్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పీవీ సాయితేజ, జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పి సాయికుమార్, ఎమర్జెన్సీ వింగ్ సభ్యులు న్యాయవాది బెజవాడ అభిసాగర్, డాకారపు పుష్యమిత్ర,రెడ్ క్రాస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


## అబ్దుల్ కలాం జయంతి సందర్బంగా రక్తదానం




**కావలి, పెన్ పవర్ అక్టోబర్15**
బహుముఖ ప్రజ్ఞాశీలి, రచయిత, మిసైల్ మ్యాన్, గొప్ప శాస్త్రవేత్త, దేశానికి రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయులు, భారతరత్న గ్రహీత, స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా కావలి రెడ్ క్రాస్ సభ్యులు,రక్తకేంద్రం సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆ మహానుభావునికి ఘన నివాళు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ యోగ కేంద్రం కన్వీనర్ కె హరినారప రెడ్డి మాట్లాడుతూ, పేపర్ బాయ్ నుంచి శాస్త్రవేత్త, రాష్ట్రపతి వరకు ఎదిగి పిల్లలకు అత్యంత ఇష్టమైన వ్యక్తిగా కలాం పేరు తెచ్చుకున్నారని, 'కలలు కనండి.. వాటిని నిజం చేసుకోండి' అంటూ యువతకు ఇచ్చిన సందేశం ఇప్పటికీ స్ఫూర్తిని ఇస్తోందని, భారతరత్న కలాంకు పిల్లలు, విద్యార్థులు మీద ఉన్న ప్రేమను, ఆ ప్రోత్సాహన్ని గుర్తించి ప్రపంచ దేశాలు కలాం పుట్టిన రోజు అక్టోబర్15ను 'ప్రపంచ విద్యార్థుల దినోత్సవం'గా నిర్వహిస్తున్నాయని . ఇది కలాం కే కాదు! భారతదేశ ప్రతి పౌరుడికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ సందర్బంగా రక్తదానం చేసిన రెడ్ క్రాస్ సిబ్బంది వి మధుసూదన్ రెడ్డి, సిహెచ్ వెంకటేశ్వర్లు,డి వి పద్మావతి ( 26వ సారి ),ఇండ్ల అనిల్ కుమార్, జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పసుపులేటి సాయి కుమార్ (20వ సారి ), ఇతర రక్తదాతలు ఆర్ మాధవ,జి శ్రీకాంత్, జి శేషు,ఎండీ వాసీమ్ అక్రమ్, వి వంశీ, పి ప్రమోద్ లను కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పీవీ సాయితేజ అభినందించారు.

# గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యం

### చీరాల శాస న సభ్యులు మద్దులూరి మాల కొండయ్య







**వేటపాలెం, అక్టోబర్ 15, పెన్ పవర్**
గ్రామ స్వరాజ్యం ఎన్డీ ఏ సర్కార్ తోనే సాధ్యమవు తుందన్న ఆత్మవిశ్వాసాన్ని, చీరాల శాసన సభ్యులు మద్దు లూరి మాల కొండయ్య వెలి బుచ్చారు. చీరాల నియోజక వర్గ వ్యాప్తంగా ప్రారంభమైన, పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాలలో, ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు చేసి, వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టి, వేగవంతం చేసిందని, ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత, మళ్ళీ గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయన్నారు. గ్రామసభల్లో ఆమోదించిన 30 వేల పనులకు సంబంధించిన పనులు, నేటి నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా, పల్లె పం డుగ - ప్రగతికి అండగా, వారో త్సవాలలో భాగంగా, వేటపాలెంమండలం, చల్లారెడ్డిపాలెం గ్రామంలో రూ.30 లక్షల వ్య యంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే కొండయ్య శంకుస్థాపన చేశారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, ఏపీ ప్రభుత్వ పల్లె పండుగ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిన, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూ టి సీఎం పవన్ కళ్యాణ్ లకు, ప్రత్యేకంగా ధన్యవాదాలు తె లుపు తున్నట్లు, చీరాల ఎమ్మె ల్యే మద్దులూరి మాలకొండ య్య పేర్కొన్నారు. గ్రామ స్వ రాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యమవుతుందని, ఒకే రోజు 13,326 పంచాయతీ గ్రామస భలు, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం, చారిత్రా త్మకమన్నారు. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో, 30 వేల పనులు చేపడుతున్నామన్నారు. సంక్రాంతిలోపు గ్రామాల్లో, 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను,పూర్తిచేయాలనే లక్ష్యం తో, పని చేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచా యతీలను నిర్వీర్యం చేసి, స ర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందని, జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచా యతీ నిధులను కూడా దారి మళ్లించారని ఎమ్మెల్యే కొండ య్య ఆరోపించారు. కార్యక్ర మంలో అధికారులు, కూటమి పార్టీ నేతలు, నాయకులు, కా ర్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

# చేతుల పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ

### కొమరోలు లోని గ్రామ సచివాలయాల ప్రాంగణంలో హ్యాండ్ వాష్ డే నిర్వహణ.

### చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించిన పంచాయితీ కార్యదర్శి బ్రహ్మయ్య.

### చేతుల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించిన గ్రామ సచివాలయ కార్యదర్శి శ్రీనివాసులు.





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 15**
ఆరోగ్య పరిరక్షణకు చేతుల శుభ్రత ఎంతో అవసరమని కొమరోలు పంచాయితీ కార్యదర్శి దేవరశెట్టి బ్రహ్మయ్య తెలిపారు. చేతుల పరిశుభ్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం కొమరోలు లోని గ్రామ సచివాలయాల ప్రాంగణంలో చేతుల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య మాట్లాడుతూ పిల్లలు ,పెద్దలు అందరూ ప్రతిరోజు భోజనం చేసే ముందు చేతులను శుభ్రపరుచుకోవడం ఎంతో ప్రయోజనమని ఆయన తెలిపారు. చేతులు పరిశుభ్రంగా ఉంటేనే మనము తీసుకునే ఆహారం పరిశుభ్రంగా జీర్ణాశయంలోనికి చేరుతుందని అన్నారు. సూక్ష్మజీవులు క్రిములతో కలిసిన ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యం దెబ్బతిని అనారోగ్యం పాలవుతామని అని చెప్పారు. అందువల్ల ఆహారం తీసుకునే ముందు, మలవిసర్జనకు వెళ్లి వచ్చిన తరువాత తప్పనిసరిగా సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలని ఆయన చెప్పారు . పాఠశాలల్లో విద్యార్థులు ఆటలు ఆడిన తర్వాత ,భోజనం చేసే ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని ఆయన సూచించారు. చేతులను శుభ్రం చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించే అనేక మంది విద్యార్థులు అనారోగ్యాలకు గురై చదువులను అర్ధాంతరంగా నిలిపివేస్తున్నట్లుగా అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయని ఆయన తెలిపారు. పెద్దలు కూడా చేతులను సబ్బుతో శుభ్రం చేసుకుంటూ వారి చిన్నారులకు చేతుల పరిశుభ్రతపై సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో సచివాలయాల సిబ్బందితో చేతుల పరిశుభ్రత పై కొమరోలు3 గ్రామ సచివాలయ కార్యదర్శి ఓ శ్రీనివాసులు ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు 2 పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, వీఆర్వోలు రమణారావు, పాండు, హనీషా, మహిళా పోలీసులు శిరీష, రమాదేవి, డిజిటల్ అసిస్టెంట్ దాక్షాయని ,పలువురు సిబ్బంది తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పులకుర్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మద్రిపూడిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 15**
మండల కేంద్రమైన మద్రిపూడి లో అభివృద్ధి పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులు శ్రీకారం చుట్టారు ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం నాడు 25 లక్షల నిధులతో సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ముందుగా శిలాఫలకాన్ని మండల టిడిపి కన్వీనర్ సిహెచ్ నర్సారెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జ్వాలా నరసింహారావు, మండల అభివృద్ధి అధికారి జగదీష్, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ జాలయ్య, సర్పంచ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణ, వీఆర్వో బడే సాహెబ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు టి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్ వీరనారాయణ, జిల్లా జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, మండల దేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురజాల పోలయ్య, గురజాల జార్జి, టిడిపి నాయకులు సిహెచ్ నర్సారెడ్డి జి శ్రీనివాసులు రెడ్డి, కే మోహన్ రావు, పాస్టర్ డి స్టీఫెన్, కే హానక్, జాన్, కాటయ్య, రూబెన్ తోపాటు డ్వాక్రా గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాంకి ఘనంగా నివాళులర్పించిన డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడు



**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 15**
పసుపులేటి సుధాకర్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ నందు పద్మ విభూషన్,డాక్టర్ అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా వివిధ స్వచ్ఛందసంస్థ ల గౌరవ అధ్యక్షులు షేక్. బాష ఆధ్వర్యంలో మాజీమున్సిపల్ చైర్మన్ డాక్టర్. ప్రభాకర్ నాయుడు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ డాక్టర్ అవుల్ ఫకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం తమిళ్ నాడు లోని రామేశ్వరం లో 15-10-1931సంలో పడవయజమాని జైను లబ్దీన్, ఆశీయమ్మ దంపతులకు పేద కుటుంబంలో జన్మించారు అని ఎంతో కష్టపడి, బాధపడి పేపర్ బాయ్ గ కూడ పనిచేసి ఇష్టపడి చదివి,ఉన్నత చదువులు అభ్యశించి, ఉన్నత శిఖరాలకు ఎదిగారు అన్నారు.అబ్దుల్ కలాం నిరాడంబరులు, వివాహంచేసుకోకుండ భారత దేశం కొరకు అహర్నిశలు శ్రమించారు. క్షిపణిశాస్త్ర వేత్త,మిస్సయిల్ మాన్ గ పిలవబడే కలాం పద్మశ్రీ, పద్మ విభూషన్, భారతరత్న, తో పాటు 16 గౌరవ డాక్టరేట్స్ పొందారని అబ్దుల్ కలాం అత్యున్నత భారత 11వ రాష్ట్రపతి పదవికి 18-07-2022తేదిన జరిగిన ఎన్నికలలో బ్రహ్మాండమైన ఆదిఖ్యతతో ఎన్నికయి, నిరాడంబరముగా, అంకితభావముతో నిస్వార్ధంగ నిర్వహించి ఆ పదవికి వన్నె తెచ్చారు అన్నారు. డేర్ టు డ్రీమ్స్, కేర్ టు అచ్చివ్ మెంట్ కలలు కనండి.. కలలు సాకారం చేసుకోండి, చినిగిన చొక్క అయిన తోడుక్కో-మంచి పుస్తకాన్ని కొనుక్కో అనే వినాదం,విద్యార్థి లోకానికి ఎంతగానో ఆకర్షించింది,కలాం ఒక సందర్భములో ఈ ప్రపంచం చెడ్డవారివల్ల చెడిపోలేదు చెడును ప్రశ్నించకుండ, చేతులు కట్టుకొన్న మంచివారివలన చెడిపోతుంది అని తెలియ చేశారు అని అబ్దుల్ కలాం 27-07-2015 తేదిన షిల్లాంగ్ లో ఏ విద్యార్థులు అయితే ఇష్టపడుతారో వారి మధ్యన వారితో ముచ్చటిస్తూ గుండె పోటుతో మృతి చెందారు వారుచని పోయేనాటికి పాయింట్ ఆరు ప్యాంట్లు,4చొక్కాలు,250 పుస్తకాలు,3సూట్ కేసులు,వారి వద్ద ఉన్నవి అని వాటితో పాటు మిగిలిన టీవీ, ఏసీ కార్,భూమి, బ్యాంకు బ్యాలెన్స్,8సం పెన్షన్, వారి స్వగ్రామము అభివృద్ధి కి విరాళముగా ఇవ్వడం జరిగింది అని అబ్దుల్ కలాం నీతి, నిజాయితీ, నిష్కల్మషం,తో దేశసేవకే తన జీవితమును అంకితంచేశారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పై కార్యక్రమంలో వివిధ స్వచ్చేంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్. బాష, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్. ప్రసాద్ రావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, అజిత్ బాబు, ఆపద్భాంధవ సేవా ట్రస్,మధుసూదన్ రావు, సంయుక్తసేవా సంస్థ సురేంద్ర, లోకసత్త మాలకొండారెడ్డి, టైం టు హెల్ప్ నందిపాటి రమేష్ మాజీ కౌన్సిలర్ మస్తాన్, విజయభారత్ ట్రస్ట్, కిరణ్ కుమార్, శివ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 15**
పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి, క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ %ఇ% పట్టణ అధ్యక్షులు షైక్ చాంద్ బాషా, మండల బూతు కమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి,కో-ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, ఎస్టీ సెల్ శ్రీరామ్ శ్రీనివాసులు, సర్పంచ్ పైడాల వెంకటరెడ్డి, చల్లా నారాయణ, కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, తుపాకుల ఆంజనేయులు,షైక్ కాలేషా , కుందురు మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేసినటువంటి మహోన్నత వ్యక్తి ఎపిజే అబ్దుల్ కలాం

### - బాపట్ల పార్లమెంట్ సభ్యులు తేనేటీ కృష్ణ ప్రసాద్

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 15:**
భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా కర్లపాలెం రెవెన్యూ కార్యాలయం సమీపంలోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు ప్రధాన నేషనల్ పార్టీలు కలిసి ఆయనను రాష్ట్రపతిగా ఎన్నుకోవడం జరిగిందని అందుకే ఆయనను పీపుల్స్ ప్రెసిడెంట్గా పిలిచేవారని ఈ సందర్భంగా ఎంపీ క్రిష్ణ ప్రసాద్ గుర్తు చేశారు. ఎప్పుడు కూడా ప్రజల కోసమే కష్టపడ్డారని పేదల కోసం పరితపించే వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ హరే రామకృష్ణ , పీడీ డ్వామా విజయలక్ష్మి , తహసీల్దార్ సుందరమ్మ , ఎంపిడిఓ వెంకటేశ్వర్లు , జడ్పీటీసీ కర్లపాలెం పిట్ల వేణుగోపాలరెడ్డి, జడ్పీటీసి గుంపుల కన్నయ్య, కర్లపాలెం మండల వైస్ ప్రెసిడెంట్ పఠాన్ ఖాన్, ప్రెసిడెంట్ పమిడి వెంకటరాజు, జనసేన నాయకులు చిలకలా సురేంద్ర బాబు, కర్లపాలెం సర్పంచ్ నక్కల లలిత కుమారి, పంచాయతీ సెక్రటరీ సునీత, పఠాన్ రాజేష్, మంతెన హరి జితేంద్ర వర్మ, నక్క ప్రకాష్ రావు, గవిని ప్రసాద్, కె. ఏడుకొండలు, తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# వర్షం సైతం లెక్కచేయకుండా పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు: అక్టోబర్ 15**

దర్శి మండలం లో పల్లె పండుగ - పంచాయతీవారోత్సవాలు లలో బాగంగా జముకులదిన్నె, సామాంతపూడి పాపిరెడ్డి పాలెం బండివెలిగండ్ల గ్రామాలలో పాల్గొన్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు , మండల స్పెషల్ ఆఫీసర్ మెప్మా పీడీ రవికుమార్ , దర్శి మండల ఎంపీడీఓ ఎల్. కృష్ణామూర్తి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఈఓపీఆర్డీ ఏ. సుధాకర రావు , ఎంఈఓ1 రఘురామయ్య , ఎంఈఓ 2 రమాదేవి , తదితర పంచాయతీ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా డా.,లక్ష్మీ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ఆనాడు గాంధీ కన్న కలలను నేడు మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పల్లె పండుగను ప్రారంభించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రతి పల్లె ప్రగతి వైపు పయనించాలని రోడ్లు, డ్రైన్ లు నిర్మాణం, తాగు సాగునీటి కోసం మెరుగైన వసతులు గ్రామాలలో ఏర్పాటు చేయాలన్న మహోన్నత లక్ష్యంతోనే పంచాయతీ వారోత్సవాలను ఒక పండుగలాగా నిర్వహించుకుంటున్నాం. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సీమల అభివృద్ధికి 4,500 కోట్ల రూపాయలను కేటాయించిన ఘనత మన ఉపముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ని చెప్పక తప్పదు. 30 వేల పనులను చేపట్టే కార్యక్రమంలో భాగంగా ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా మూడు వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 500 కిలోమీటర్ల మేర తారు రోడ్లు 25 వేల గోకులాలు, పదివేల వాన నీటి సంరక్షణ కందకాలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాల అభివృద్ధి పండుగకు నాంది పలికిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం. మనం గత వైసిపి పాలకులను చూసాం...ఉపాధి హామీ నిధులను 35 వేల కోట్లకు పైగా దోచుకున్నారు. గ్రామ పంచాయతీలలో ఎలాంటి అభివృద్ధి చేపట్టకుండా పంచాయతీ నిధులను కూడా పక్కదారి పట్టించి, కనీస మౌలిక సదుపాయాలను కల్పించకుండా గ్రామాలను గాలికి వదిలేశారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాలుగు నెలల పాలనలో గ్రామాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టాం మన ఉప ముఖ్య మంత్రివర్యులు, గ్రామీణ శాఖ మాత్యులు గౌరవనీయులు పవన్ కళ్యాణ్ గ్రామ సభలు నిర్వహించారు. తద్వారా గ్రామాల్లో సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా గ్రామపంచాయతీలో బకాయిలు ఉన్న 1450 కోట్లు నిధులను మంజూరు చేసి గ్రామ పంచాయతీలకు ఊపిరి పోశారు. గత ప్రభుత్వంలో ఉసూరు మంటున్న గ్రామ పంచాయతీలలో వెలుగులు నింపడం కోసం మన ప్రభుత్వంలో పల్లె పండుగను ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకుంటాం. మనకెంతో ఆనందంగా ఉంది, ప్రతి పల్లెలో అభివృద్ధి లక్ష్యంగా సిమెంట్ రోడ్లు, డ్రైన్ లు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో మన కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజల కోసం పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగానే దర్శి నియోజకవర్గంలో ప్రతి పల్లెలో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, పంచాయితీలకు ఊపిరి పోసేందుకు పల్లెల్లో అభివృద్ధి పండుగకు శ్రీకారం చుట్టామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన మన ప్రియతమ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి దర్శి మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వంలోనే ముస్లింల అభివృద్ధి సాధ్యం

### రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహమ్మద్ స్పష్టం



పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 15

తెలుగు దేశ ప్రభుత్వంలోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ చెప్పారు మంగళవారం సాయంత్రం విజయవాడ నుండి కదిరికి వెళ్తూ మార్గమధ్యంలోని పొదిలిలో ఆయన కొద్దిసేపు ఆగారు ఈ సందర్భంగా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ముస్లింలకు ఎటువంటి మేలు జరగలేదని విమర్శించారు ప్రస్తుత చంద్రబాబు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింలకు పూర్తిగా స్వేచ్ఛ లభించిందని, ముస్లింల అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ముందుగా ముస్తాక్ అహ్మద్ స్థానిక విశ్వనాధపురం లోని డాక్టర్ ఇమాంస వైద్యశాలలో ఏర్పాటుచేసిన మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలకు నిలయంగా పెద్ద కన్నలి బీసీ కాలనీ

# చినుకు పడితే చిత్తడే...

### పల్లె పండగ వారఉత్సవాలలో" నైనా పరిష్కారం లభించేనా...?

**తొట్టంబేడు - పెన్‌పవర్, అక్టోబరు 15**

తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ లోని బీసీ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. గతంలో బీసీ కాలనీ కు సీసీ రోడ్డు మంజూర అయింది. అప్పటి కాంట్రాక్టర్ సుమారు ఒక కిలోమీటర్ దూరం ఉన్న సిసి రోడ్లు అటువైపు ఇటువైపు వేసి మధ్యలో సగభాగం వదిలేశారు. గ్రామపంచాయతీలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉండటంతో నిత్యం భారీ వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. రైతులు పొలం పనులు చేసుకునేందుకు ఈ రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాల్సి ఉంది. చినుకు పడితే మట్టి రోడ్డు చిత్తడి చిత్తడి గా మారి వాహనదారులు గ్రామానికి వెళ్లాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. మట్టిరోడ్డు గుంతల్లో పడి పలువురు గాయాల పాలవుతున్నారు. గ్రామానికి సమీపంలోనే ఆరు రోడ్లతో జాతీయ రహదారిని నిర్మించారు. జాతీయ రహదారి చేరుకోవాలంటే ఈ రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాల్సి ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,కూలి పనులకు వెళ్లే కార్మికులు, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పెద్ద కన్నలి పంచాయతీలోని బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, హరిజనవాడ, గ్రామంలోనూ మురికి కాలువలు పూర్తిగా లేవు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడంతో ఈ నీటిని త్రాగుతున్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. ఇటీవల విద్యుత్ బల్బులు ఏర్పాటు చేసినప్పటికీ కొన్ని బల్బులు వెలగడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. 'పల్లె పండగ, వారోత్సవాలలోనైనా గ్రామంలో సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



# ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 15**

భారతదేశ 11వ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అని యారవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని స్వయంకృషి సేవా సంస్థ కార్యాలయం నందు మంగళవారం ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం యారవ శ్రీనివాసులు ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవుల్ పకీర్ జైనులబ్ధీన్ కలామ్ తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఒక తమిళ ముస్లిం కుటుంబంలో 1931, అక్టోబరు 15 న జన్మించాడు. తండ్రి జైనులబ్ధీన్, పడవ యజమాని. తల్లి ఆషియమ్మ గృహిణి. పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాల కోసం కలామ్ చిన్న వయసులోనే పని చేయడం ప్రారంభించాడు. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, తన తండ్రికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి వార్తా పత్రికలు పంపిణీ చేసేవాడు.పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవటానికి తపన పడేవాడు. ఎక్కువ సమయం కష్టపడేవాడు. రామనాథపురం స్క్వార్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్ లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక, కలామ్ తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో చేరి, 1954 లో భౌతికశాస్త్రంలో పట్టా పొందాడు. అప్పట్లో ఈ కళాశాల మద్రాస్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థగా ఉండేది. ఈ కోర్సుపై అతనికి కోర్సు పూర్తి అయ్యేవరకు మక్కువ కలగలేదు. నాలుగు సంవత్సరాలు ఈ కోర్సు చదివినందుకు తరువాత చింతించాడు. 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజనీరింగులో చేరాడు. కలామ్ సీనియర్ తరగతి ప్రాజెక్ట్ పనిచేస్తుండగా, పురోగతి లేకపోవడంతో డీన్ అసంతృప్తి చెంది ప్రాజెక్ట్ తదుపరి మూడు రోజుల్లో పూర్తి చేయకపోతే తన ఉపకారవేతనం రద్దుచేస్తాను అని బెదిరించాడు. ఇచ్చిన గడువులో కష్టపడి పని పూర్తిచేసి డీన్ ను ఆకట్టుకున్నాడు. తరువాత డీన్ "కలామ్ నీకు తక్కువ గడువు ఇచ్చి, ఎక్కువ ఒత్తిడి కలిగించాను" అన్నాడు. ఎనిమిది స్థానాల కొరకు జరిగిన ప్రవేశ పరీక్షలో తొమ్మిదో స్థానం పొంది యుద్ధ పైలట్ కావాలనే తన కలను సాకారం చేసుకునే అవకాశాన్ని త్రుటిలో కోల్పోయాడు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సేవ సంస్థ సభ్యులు , షేక్ గౌస్ బాషా, ఆర్ఆర్ రఫీ, రహిమాన్, పులి నయాబ్,మితికల నారాయణ, వెంకన్న, జిలాని, తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు ఆహారం అందజేత



**వేటపాలెం,పెన్ పవర్,అక్టోబర్ 15**

వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయితీ కటారిపాలెం గ్రామంలో యానాది సంఘం కాలనీవాసులకు గ్రామపార్టీ అధ్యక్షులు పూర్ణ, సుధీర్ ఆహార ప్యాకెట్స్,వాటర్ పంపిణీ చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలనీలోకి వరదలు వచ్చిఇబ్బందులు పడుతుండడంతో తమ వంతుగా ఆహారం అందజేసి మంచిమనసు చాటుకున్నారు.

## జనసేన పార్టీ వీర మహిళ జ్యోతికి 5000 వేలు ఆర్థిక సహాయం అందించిన వెంకటసుబ్బయ్య



**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 15**

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు కావలి పట్టణంలోని 16 వ వార్డు బాలకృష్ణ రెడ్డి నగర్ లో నివాసముంటున్న జనసేన పార్టీ వీర మహిళ కోసూరి జ్యోతి పూరింటిలోకి నీరు చేరి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య మంగళవారం 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ టీట్కో చైర్మన్ మరియు నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు బాలకృష్ణ రెడ్డి నగర్ లో నివాసముంటున్న జనసేన పార్టీ వీర మహిళ కోసూరి జ్యోతి పూరిల్లు తుఫాను ప్రభావంతో భారీ వర్షాల కారణంగా ఈమె ఇంటిలోకి నీళ్లు వచ్చి తన పిల్లలు మరియు ఈమె అమ్మ పెద్దావిడ కూడా ఉరుస్తున్న ఆ పూరింటిలోనే ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారని అందువల్లే ఆమెకి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా జన సైనికులు, వీర మహిళలు ఆర్థిక సహాయం చేయదలచుకున్నవారు ఫోన్ నెంబర్ 8 0 9 6 3 6 3 3 9 7 కు ఫోన్ చేసి సహాయం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు ఇంచార్జ్ షేక్ జిల్లాని, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నదులు, వాగులు, వంకలు, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్లడం ప్రమాదకరం...దయచేసి ఎవ్వరూ ప్రమాదం కొనితెచ్చుకోవద్దు.

### ఎమ్మెల్యే ముత్తు ముల అశోకరెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 15**

రానున్న 48 గంటలలో భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు ముల అశోకరెడ్డి తెలిపారు చెరువులు, కుంటలు నిండి,లోతట్టు ప్రాంతాలు, గండి పడే అవకాశాలపై ముందస్తుగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆశోక్ రెడ్డి ఆదేశించారు. ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు సిబ్బందితో సహాయకచర్యల్లో పాల్గొనేందుకు జిల్లా లో వున్నారని .అవసరమైతే తప్ప ఇంటినుండి బయటకు రావద్దని అయన తెలిపారు. ముఖ్యంగా పిల్లలను కుంటలు చేరువులవద్దకు పంపవద్దన్నారు ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దన్నారు.

## పల్లె పల్లెలో పండుగ... శంకుస్థాపనలు మెండుగా...!

- చీడిపాలెం,అంతాడ, మర్రివాడ, ఎం. మాకవరం లలో పనుల ప్రారంభం





**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 15:** మండలంలో మంగళవారం పల్లె పల్లెలో జరిగిన పల్లెపండుగ కార్యక్రమాల్లో అభివృద్ధి పనులను మెండుగా ప్రారంభించారు.మండలంలోని చీడిపాలెం, ఎం.మాకవరం, మర్రివాడ, అంతాడ పంచాయతీలలో వేరువేరుగా ఎంపీడీవో మేరీ రోజ్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా ట్రంచ్ లను ప్రారంభించారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ పల్లె పండుగ కార్యక్రమాల్లో మర్రివాడలో మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, సర్పంచ్ మాదల సత్యవతి, సచివాలయ సిబ్బంది, వీఆర్పి జుర్రా సత్యనారాయణ, అలాగే చీడిపాలెంలో సర్పంచ్ నత్తూరు సోమన్నదొర, సచివాలయ సిబ్బంది, విఆర్పి సుధారాణి, ఎం.మాకవరంలో సర్పంచ్ చిన్న తల్లి, రాజబాబు, కూటమి నేతలు కొర్రు రామమూర్తి, పోటుకూరి సన్యాసిరావు, కొర్రు పుల్లయ్య, సచివాలయ సిబ్బంది, అలాగే అంతాడలో సర్పంచ్ సుర్ల చందర్రావు, ఎంపీటీసీ ఇరువాడ సత్యవాణి, బిజెపి నేత రీమల చందర్రావు, సచివాలయ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పలువురు గ్రామ పెద్దలు, ఉపాధి కూలీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## రైతులు సకాలంలో సరైన పద్ధతులు పాటించాలి

- "పొలంపిలుస్తుంది "లో చింతపల్లి సహాయ సంచాలకులు: జాహ్నవి



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 15:**రైతులు సకాలంలో సరైన యాజమాన్య సాగు పద్ధతులను పాటిస్తే పంటలలో అధిక దిగుబడి సాధించవచ్చునని వ్యవసాయ శాఖ చింతపల్లి సబ్ డివిజన్ సహాయ సంచాలకులు జాహ్నవి సూచించారు. మంగళవారం మండలంలోని గుమ్మడివాని పాలెంలో మండల వ్యవసాయ అధికారిని ఉమాదేవి నేతృత్వంలో నిర్వహించిన " పొలం పిలుస్తుంది " కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ...రైతులందరూ సకాలంలో సరైన పద్ధతులు పాటించాలని, అందరూ వ్యవసాయ యాంత్రీకరణ గురించి తెలుసుకోవాలని కోరారు. ఈ-పంటలో ఏమైనా మార్పులు జరిగితే సోషల్ ఆడిట్ ద్వారా వాటిని సరి చేసుకోవచ్చుని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు.

వరి మరియు జీడి ప%శీ%టలను పరిశీలించి సరైన సూచనలు ఇచ్చారు. మండల వ్యసాయాధికారి ఉమాదేవి మాట్లాడుతూ ...వ్యవసాయ యాంత్రీకరణ గురించి వివరించారు. రైతులు పంటను కాపాడుకోవడానికి సోలార్ ఫెన్సింగ్, రబీ లో పంటలు పండించుకోవడానికి పశువుల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు. పాడేరు డిఆర్ సి వ్యవసాయ అధికారి విజయ లక్ష్మి మాట్లాడుతూ... వరిలో సమగ్ర పంటల యాజమాన్యం గురించి వివరించారు. పశు వైద్యాధికారి దుర్గ ప్రసాద్, గ్రామ వ్యవసాయ సిబ్బంది రాజేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండగ కార్యక్రమంలో కందకాలు పనుల ప్రారంభం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీ చెక్కల మద్ది గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా సుమారు 7 లక్షల అంచనా వ్యాయాయంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న స్టిగ్గర్ ట్రెంచ్(కందకాలు) పనులను స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, ఎంపీటీసీ మాడి రామన్న ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆగస్టు 23వ తేదీన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల నిమిత్తం చేసిన తీర్మానాలను అనుసరించి గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మాణం చేసిన పనులను పూర్తి చేయటం కొరకు పల్లె పండగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, అందులో భాగంగా చెక్కల మద్ది గ్రామంలో స్టగర్ ట్రైన్స్ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడిగట్ల రాజు, ఎంపీటీసీ మాడి రామన్న, డిడిఓ సెక్రెటరీ రాజ్యలక్ష్మి, వార్డు సభ్యులు కిల్లో మహాలక్ష్మి, మోహన్ బాబు, నాయకులు పిల్ల బుజ్జి, ఉపాధి హామీ పథకం సిబ్బంది ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ రామ్మూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ బి లింగరాజు, గోవిందు, స్థానికులు బాకూరు కోటేశ్వరరావు, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అత్త సొమ్ముతో అల్లుడుల్లు కూతుర్లు విహార యాత్రలు

- అన్న నానుడి నిజం చేస్తున్న జీ.వీ.ఎం.సీ కార్పొరేటర్స్ టూర్
- ప్రజా ప్రయోజనం లేని అధ్యాయన యాత్ర
- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కామెంట్స్
- జీ.వీ.ఎం.సీ కార్పొరేటర్లు టూర్ కి కార్పొరేషన్ వారి ఆర్థిక పరమైన అనుమతి వున్నదా అనే సందేహం కలుగుతోంది
- అలా వున్నట్లయితే సదరు ఖర్చు ఏవిధంగా అంచనా వేసి ఉన్నారు?
- ఈ అంచనాలను అనుమతించిన అధికారి ఎవరు?
- సదరు అనుమతికి గల చట్టబద్ధత ఏంటి?

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 15.** :జీ.వీ.ఎం.సీ కార్పొరేటర్లు టూర్ కి కార్పొరేషన్ వారి ఆర్థిక పరమైన అనుమతి వున్నదా అనే సందేహం కలుగుతోంది ,ఒక వేళ మేయర్ ముందస్తు అనుమతి ఇచ్చినట్లయితే,ఈ అంశం అత్యవసరమని ఏవిధంగా భావించారు, గతంలో రెండు పర్యా యములు జరిపిన టూర్ కు సంబంధించిన ఖర్చు గానీ,ఆ రిపోర్ట్ గానీ కార్పొరేషన్ దృష్టి కి తీసుకుని రాకుండా మరల టూరు ప్రతిపాదిం చడం ఎంత వరకు సముచి తం,గతంలో జరిపిన టూర్లు కు దరిదాపు రెండు కోట్లకు పైగా ఖర్చు అయ్యింది.మరల ఈ అధ్యయనయాత్రకి కోటి రూపాయలు పైగా ఖర్చు మొత్తంగా ఇప్పటికీ 3 కొట్లు పైగా అధ్యయన యాత్ర పేరిట ఖర్చు అయ్యాయి. రమారమిగా ఒక్కక్క కార్పొరేటర్ కి సంవత్సరం నకు లక్ష రూపాయలు చొప్పున కోటి రూపాయ లు అనగా మొత్తం ఒక సంవత్సరం ఆస్తి పన్ను వసూళ్లు 300 కొట్లు ఐతే 1 % అనగా ప్రతి 100 రూపాయలు పన్ను వసూళ్లలో ఒక రూపాయి.ఏ ప్రజా ప్రయోజనం లేని అధ్యాయన యాత్ర పేరిట టూర్లు కి ఖర్చు చేయడం ఏవిధంగా సముచితం,పైగా దేశంలో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఉన్న విశాఖ నగర పాలక సంస్థ...సాధారణ నగర పాలక సంస్థలను అధ్యయనం చెయ్యడానికి కోట్లు వెచ్చించడం కూడా నిపుణులు నుంచి విమర్శలు వస్తున్నాయి,నగరంలోని ప్రజాప్రతి నిధులు కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం మరియు ప్రజలు ఆలోచించవలసిన అవస్యకత కలదు,గతంలో జరిపిన టూర్లు నందు కలిగిన అవగాహన, వాటి అనుసరించి నగరంలో జరిపిన మార్పులు వాటి అమలు గురించి కార్పొరేషన్ నందు చర్చ జరిపిన తదుపరి కార్పొరేషన్ నందు అనుమతి పొంది సదరు అవగాహన టూరు చేయడం సమంజసం. కావున సదరు అంశం పై అత్యవసర సమావేశం ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత కలదు లేనిచో సదరు ఖర్చు అంతయు దుర్వినియోగం గా బావించబడును.కనుక ఈ టూరు ప్రాతిప ది%శీ%చిన అధికార్లు గానీ మేయర్ గానీ సదరు అంశంపై పునరాలోచించాలని కార్పొరేష న్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సదరు టూర్లు పై చర్చ జరిపి వాటి ఆవశ్యకతపై తీర్మానం చేసి తగు చర్య తీసుకొనుట సమంజసం.



# 37 వ వార్డులో విస్తృత పర్యటన





దక్షిణ నియోజవర్గంశాసనసభ్యులు సభ్యులు శ్రీనివాస్

**విశాఖ దక్షిణం పెన్ పవర్ అక్టోబర్ 15 :** జీ.వీ.ఎం.సీ పరిధి దక్షిణ నియోజకవర్గం లో ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు 37 వ వార్డులో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వివిధ విభాగాల అధికా రులు జోనల్ కమిషనర్ తో కలిసి వార్డులో పర్యటించారు .ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ , మంచినీటి వసతులు, రోడ్లు, నీటి సరఫరా సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డ్ పర్యటన లో ఎమ్మెల్యే వంశీకృష్ణ దృష్టికి పలు సమస్యలను స్థానిక ప్రజలు విన్నవిం చారు. ముఖ్యంగా భజన కాలనీలో భారీగా భారీగా పెరిగిన వృక్షం తొలగించా లని , కొత్త అగ్రహారం కాలనీ లో కొత్తమ్మ పోలేరమ్మ నిర్మాణం పూర్తి చేయడానికి సహకరించాలని , కాలువలపై పలకలు వేయాలని, మంచినీటి సరఫరా సమయాన్ని పెంచాలని , పెయిన్ దొర పేట లోసామాజిక భవనంలో కొత్త పవర్ కనెక్షన్ మంజూరు చేయాలని, ఆనంద గణపతి యూ త్ సంఘం వారికి ఆర్చ్ నిర్మాణం చేపట్టాలని, గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న సామాజిక భవనం నిర్మాణం పూర్తి చేయాలని, వేటకు వెళ్లే వారి సామగ్రి భద్ర పరచడానికి కేటాయించిన షాపులను పూర్తి చేయాలని, గాంధీభవన్ జంక్షన్ లో ఉన్న మరొక సామాజిక భవనంలో నిర్మాణం పూర్తి చేసి, కనీసం సదుపాయాలు ఏర్పాటు చేయాలని , స్విమ్మర్స్ కు బకాయిలు మంజూరు చేయించాలని , పెయిన్ దొర పేటలో సామాజిక భవనంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ,గొల్ల వీధిలో పురాతన భవనం తొలగించాలి, వినాయక టెంపుల్ లో షెడ్ ఏర్పాటు చేయాలని, ఆంజనేయ స్వామి గుడి లో గేట్లు ఏర్పాటు చేయాలని, ఆటో స్టాండ్ దుర్గమ్మ గుడి వద్ద ఐరన్ గేట్లు ఏర్పాటు చేయాలని, గోడారి వీధిలో స్పీడ్ బ్రేకర్స్ వేయాలని, పలువురికి పెన్షన్ లు మంజూరు చేయాలని, అర్హులైన కొందరికి ఇళ్ళు కేటాయించాలని, వీధిలో డెబ్రీస్ తొలగించాలని , చేపల మార్కెట్ ఆధునీకరణ చేపట్టాలని ఎమ్మెల్యే గారికి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పలు సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పని పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా అప్పటికప్పుడు పూర్తికాని సమస్యలను సంబంధిత అధికారులకు తెలియపరిచి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు . వార్డు పర్యటనలో కొన్నిచోట్ల క్లీనింగ్ సరిగా లేదని అసహనం వ్యక్తం చేశారు. వార్డులో సమస్యలు పునరావృతం కాకూడదనే అధికారులకు మరొకసారి తెలిపారు. వార్డు లో సమస్యలు ఏమైనా వుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ,టిడిపి ,బిజెపి ,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## సమ్మె నోటీసు ఇస్తున్న కాఫీ కార్మికులు



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 15:**చింతపల్లి ఏపీ ఎఫ్ డి సి డివిజనల్ కార్యాలయంలో, సమస్యల మీద కాఫీ యాజమాన్యం స్పందించండి, లేదా సమ్మె తప్పదు అని, కాఫీ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు ,%చీ%, కనకవల్లిడిమాండ్ చేశారు, మంగళవారం కాఫీ కార్మికులు క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి %ూాఖీణజ%



కాఫీ కార్మిక సంఘం (సిఐటియు)
(సిఐటీయు అనుబంధం) రి.జి నెం : 1866/2001
అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటి
అడ్రస్ : పిఎంఆర్‌సి కోలనీ, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా.
సెల్ : 6303730475, 9440896147
తేది : .............

సమ్మె నోటీసు

గౌ॥శ్రీయుత డివిజనల్ మేనేజర్ గారికి,
ఎపి.ఎఫ్.డి.సి,
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు.

విషయం: వేజ్ రేటు ప్రకారం కూలి, పండ్ల సేకరణ రేట్లు పెంచాలని, హెల్పర్స్ ను కనీసం వేతనం అమలు చేయాలని, ప్లాంటేషన్ కండక్టర్స్ నియమాకంపై 2024 నవంబర్ 1 నుండి సమ్మెకు వెళ్తామని తెలియజేస్తూ.... సమ్మె నోటీసు.

[illegible]

డిమాండ్స్ :

1. కాఫీ కార్మికులకు వేజ్ రేటు ప్రకారం కూలి, పండ్ల సేకరణ రేట్లు పెంచాలి.
2. కాఫీ కార్మికులకు 26 రోజుల పని దినాలు కల్పించాలి.
3. హెల్పర్స్‌కు ప్రమోషన్లు ఇచ్చి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి.
4. ప్లాంటేషన్ కండక్టర్స్ నియమాకం చేపట్టాలి.
5. హెల్పర్లందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఇపిఎఫ్ సమస్య పరిష్కరించాలి.
6. టి.ఎ, డిఎలు ఇవ్వాలని కార్మికులకు వారంతపు పేమెంట్లు ఇవ్వాలి.
7. నివాస గృహాలు రిపేరు చేయాలి.
8. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.
9. తోటల్లో ప్రమాదాలు జరిగితే మెడికల్ ఖర్చులు యాజమాన్యమే చెల్లించాలి.
10. పనికి వచ్చిన వారందరికి సంవత్సరంలో వచ్చే ఫ్రీ (వివిధ పండగలు) మస్టర్లు అందరికి ఇవ్వాలి.

అభినందనలతో

బోనంగి చిన్నయ్యపడాల్, జిల్లా గౌరవ అధ్యక్షులు, కాఫీ కార్మిక సంఘం
ఎస్.కనకవల్లి, జిల్లా అధ్యక్షులు, కాఫీ కార్మిక సంఘం
ఎల్.సుందరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కాఫీ కార్మిక సంఘం, సెల్ : 6303730475

చింతపల్లి డివిజనల్ మేనేజర్ కార్యాలయానికి మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో ఆఫీస్ సిబ్బందికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని, కాఫీ కార్మిక సంఘం జిల్లా గైడెన్స్ బాధ్యులు, గడుతూరి సత్యనారాయణ తో కలిసి సమర్పించారు, యాజమాన్యం స్పందించాలని,కనకవల్లి, సత్యనారాయణడిమాండ్ చేశారు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారీ జీవన ప్రమాణానికి ఏపీ ఎఫ్డిసి ఇస్తున్న కూలి సరిపోవటం లేదని అభిప్రాయపడ్డారు, కాఫీ తోటలు చాలా బలహీనంగా ఉన్నాయని, తోటల సంరక్షణ కోసం యాజమాన్యం నడుం బిగించాలని కోరారు, ఈ కార్యక్రమంలోక్షేత్రస్థాయి సిబ్బంది, ప్లాంటేషన్ వర్కర్స్, నాగేశ్వరరావు, పాపారావు, రాజారావు, మోరి గిరి, శివ, హార్మోగం, తదితరులు పాల్గొన్నారు.

# శెహభాస్ ఇంకా బాగా చదవాలి...







### ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### సీతమ్మధార నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కితాబు

### విద్యార్థుల పఠనా సామర్థ్యాల పరిశీలన, మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, అక్టోబర్ 15** :సీతమ్మధార నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యా ర్థుల ప్రదర్శించిన పఠనా సామర్థ్యాలను, ఆంగ్లం లో మాట్లాడిన తీరు, గణితంలో చూపిన ప్రతిభ ను చూసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఎంతో సంతోషించారు. శెహభాస్ ఇంకా బాగా చదవాలని మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. వారి ఉత్సాహం చూసిన ఆయన గుడ్ కీప్ ఇట్ అప్ అని కితాబిచ్చారు. సీతమ్మధార పరిధి పీ%ం%టీ కాలనీలోని నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠ శాలను మంగళవారం ఉదయం సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. పదో తరగతి విద్యార్థుల గదికి వెళ్లి వారితో కాసేపు మాట్లాడారు. ఇప్పటి వరకు అయిన సిలబస్ పై కొన్ని పాఠ్యాంశాలు విద్యార్థులచే చదివించిన ఆయన పలు కోణాల్లో ప్రశ్నలు సంధించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెల గాలని, బాధ్యతగా నడుచుకుంటూ ప్రణాళిక ప్రకారం బాగా చదువుకోవాలని సూచించారు. ఆంగ్లం, హిందీపై పట్టు సాధించాలని చెప్పారు. పదో తరగతి తర్వాత జరిగే పోటీ పరీక్షల్లో సత్తా చాటాలని హితవు పలికారు. విద్యార్థుల్లోని ఆసక్తిని గమనించి పఠనా సామర్థ్యాలను మరింత పెంచాలని, చదివిన అంశాలను సుల భంగా అర్థం చేసుకునేలా దీర్ఘకాలం గుర్తు పెట్టుకునేలా మెలకువలు నేర్పించాలని ఉపాధ్యాయులను, విద్యా శాఖ అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం అదే పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక అమలు తీరును పరిశీలించారు. అక్కడ తయారు చేసిన ఆహారాన్ని రుచి చూశారు. ఈ క్రమంలో భోజన తయారు, సరకుల వినియోగం ఇతర అంశాలపై నిర్వాహకులతో మాట్లాడారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్. చంద్రకళ, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.










# అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకా అందుకో మా నృత్యమాలికా...

### శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో రాణిస్తున్న విశాఖ కళాకారులు

### హనుమంత వాహన సేవలో భక్తులను ఆకట్టుకున్న నృత్య భారతి డాన్స్ అకాడమీ కళాబృందం ప్రదర్శన

**కల్చరల్ బ్యూరో, పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబరు 15:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా హనుమంత వాహన సేవలో టిటిడి హిందూ ధర్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో విశాఖపట్నంకు చెందిన నృత్య భారతి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కళాకారులు తమ సంప్రదాయ కళలను చక్కగా ప్రదర్శించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో తొమ్మిది రోజులు పాటు తిరుమలలోని బస చేసి మడ వీధుల్లో జరిగే శ్రీవారి ఊరేగింపులో రథం ముందు తమ ప్రదర్శనలిస్తూ, భక్తులను అలారారించారు. కేవలం తిరుమలలోనే కాకుండా... కాశీ, అయోధ్య, నేపాల్ , గోవా లలో కూడా ఈ మధ్యనే అనేక ప్రదర్శనలు ఇచ్చారు.. ఈ బృందం. దేశవ్యాప్తంగా ఉన్న అనేక పేరుందిన దేవాలయాల్లో తమ ప్రదర్శనలతో మెప్పిస్తుంటారు ఈ అకాడమి కళాకారులు... కూచిపూడి, జానపదం లాంటి భిన్నమైన కళలను నృత్య రూపంలో మనోహరంగా ప్రదర్శనలిస్తూ, భక్తులను ఓలలాడిస్తారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలలో విశాఖపట్నం నృత్యభారతి డాన్స్ అకాడమీ గురు మౌనిక పట్నాయక్ ఆధ్వర్యంలో బృందంలో సుమారు ముప్పై మంది కళాకారులు తాము శ్రీ కృష్ణుని లీలలు నృత్య రూపం లో ప్రదర్శిస్తూ... భక్తులను అలరించారు. ఈ బృందం ప్రదర్శన ఆధ్యాంతం అభినయ నృత్యం వీక్షకులను కట్టిపడేసింది. బృందం ప్రదర్శించిన శ్రీ కృష్ణ లీలలు నేత్రపర్వంగా సాగాయి.

**ఆధ్యాత్మిక చింతన ఏదైనా... అక్కడ కళాకారుల నృత్య ప్రదర్శన ఉండాల్సిందే...:**
అంతటి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరని బ్రహ్మోత్సవాలలో సైతం విశాఖ కళాకారుల నృత్య మాలికలు ఉండాల్సిందే.. భక్తులు ఒక్కొక్కరు ఒక్కొక్క రూపంలో తమ భక్తిని చాటుకుంటారు... అయితే కళాకారులు మాత్రం తమ భక్తిని భగవంతునికి నృత్య రూపంలో నీరాజనాలు పడుతుంటారు.



**జీవితంలో ఈ అనుభూతి మర్చిపోలేను:**
జీవితంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు మర్చిపోలేనని, ఎన్ని నాట్య ప్రదర్శనలు ఇచ్చినా, తిరుమల లో స్వామివారి బ్రహ్మోత్సవాలలో ఆ అఖిలాండకోటి బ్రహ్మండ నాయకుడు ముందు ఇచ్చిన ప్రదర్శనే నాకు చిరస్థాయిగా మిగిలిపోతుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన ఆ గోవిందుడికి నా జన్మంతం రుణపడి ఉంటాను. - భవ్య నలనాగుల, కళాకారిణి

### కళాకారుల నైపుణ్యానికి వేదికలు ఆధ్యాత్మిక కేంద్రాలు

కళాకారులు తీర్చిదిద్దడంలో ఎంతో కఠోర దీక్షతో నాట్యం నేర్పిస్తున్నాం... వారిని కళాకారులుగా తీర్చిదిద్ది, వారికి చిన్నచిన్న ఆలయాల్లో ప్రదర్శినిస్తుండడంతో... వారిలో నైపుణ్యత పెరిగి ఆత్మవిశ్వాసం ఏర్పడి, తద్వారా ఇలాంటి బ్రహ్మోత్సవాలలో పెద్దపెద్ద ప్రదర్శనలు ఇవ్వటానికి అవకాశం కలుగుతుంది. ప్రతీ ఒక్క కళాకారుడు భగవంతుని సన్నిధిలో ప్రదర్శన ఇవ్వాలని కోరుకుంటారు. ఇక బ్రహ్మోత్సవాలు విషయం కొస్తే మా నృత్య బృందం అనుకున్న దానికంటే అమోఘంగా ప్రదర్శన ఇచ్చి.. భక్తులను మెప్పించాయని అనుకుంటున్నాం.. ఈ అవకాశం కల్పించిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.
- గురు : వి. మౌనిక పట్నాయక్, నృత్య భారతి డాన్స్ అకాడమీ, విశాఖపట్నం.



# మద్యం షాపుల్లోనూ... మహారాణులే...

**విజయవాడ, అక్టోబరు 15, పెన్ పవర్:** మహిళలు.. మహారాణులు.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే మహనీయుల లక్ష్యం. అందుకు తగ్గ రీతిలో మహిళలు నేటి కాలంలో అన్ని రంగాలలో రాణిస్తున్నారనే చెప్పవచ్చు. అయితే మద్యం మాట ఎత్తితే చాలు.. చాలా వరకు మహిళలు మా కుటుంబాలు బుగ్గి పాలవుతాయని అంటుంటారు. కానీ ఏపీ కొత్త మద్యం పాలసీ అమలులోకి తెచ్చేందుకు చేపట్టిన లాటరీలో మహిళలకు కూడా జాక్ పాట్ తగిలింది. ఇదొక వ్యాపార మార్గంగా చూస్తే ఆ మహిళలకు అదృష్టం వరించినట్లే.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక.. నూతన మద్యం పాలసీ తీసుకొస్తామని హామీ ఇచ్చింది. అదే రీతిలో నూతన మద్యం విధానం కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. అంటే ఆయా జిల్లాలలో మొత్తం ఎన్ని వైన్ షాపులు ఏర్పాటు చేస్తారో ప్రకటన జారీ చేసి.. ప్రతి ఒక్క దరఖాస్తుకు రూ. 2 లక్షలు చెల్లించాలని తెలిపి.. దరఖాస్తులను స్వీకరించింది. దీనితో 3396 మద్యం దుకాణాలకు మొత్తం 89,882 దరఖాస్తులు రాగా.. దరఖాస్తు ఫీజు ద్వారా ప్రభుత్వానికి రూ. 1797.64 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక ముందుగా చెప్పినట్లుగా లాటరీ పద్ధతి ప్రకారం నేడు షాపుల ఎంపిక ప్రక్రియను కూడా అధికారులు పూర్తి చేశారు. ఈ లాటరీ పద్ధతిపై వైసీపీ నుండి పలు విమర్శలు వస్తుండగా.. వాటికి తావులేకుండా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది.కాగా దరఖాస్తు చేసుకున్న వారి ముందు ఒక్కొక్క లాటరీ తీసి.. ఎన్నికల్లో విజేతను ప్రకటించినట్లుగా.. అధికారులు కూడా ఆ షాప్ లాటరీలో ఎవరికి వరించిందో వారి గట్టిగా చెప్పారు. అయితే ఈ రెండు జిల్లాలలో మాత్రం పేర్లు పలికిన వెంటనే అందరూ షాక్ కు గురయ్యారు. దానికి కారణం ఎవరి పేరు తీసినా.. మహిళల పేర్లే. అదృష్టం అంటే వీరిదే.. అదే ఎన్ని దరఖాస్తులు వచ్చినా? అలా ఇలా కలియ తిప్పినా.. అక్కడ మహిళలకే అదృష్టం వరించింది.ఎన్టీఆర్ జిల్లాలో కూడా మద్యం షాపుల కోసం లాటరీ నిర్వహించారు అధికారులు. ఇక్కడ జరిగిన లాటరీ పద్ధతి ఎంపికలో ఏకంగా 16 మద్యం షాపులను మహిళలు దక్కించుకోవడం విశేషం. అంతేకాదు కృష్ణా జిల్లాలో ఏడు మద్యం షాపులను కూడా మహిళలే దక్కించుకున్నారు. దీనితో ఆ మహిళల ఆనందానికి అవధుల్లేవు. అయితే ఎన్టీఆర్ జిల్లాలో 16 షాపులు మహిళలకు కైవసం కావడం విశేషం కాగా..



లాటరీలో షాపులు దక్కని వారు సైలెంట్ అయ్యారు.ఇలా బిజినెస్ రూపంలో ఆలోచించిన మహిళలు.. మద్యం వ్యాపారంలో కూడా ముందడుగు వేయగా.. వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగాలని కోరుకుందాం అంటున్నారు అధికారులు. ఇది ఇలా ఉంటే ప్రకాశం జిల్లాలో మాత్రం ఓ వైపు లాటరీ పద్ధతి సాగుతుండగా.. మరో వైపు మద్యం నూతన పాలసీని రద్దు చేయాలని నిరసన తెలపడం మరో విశేషం. చివరకు నిరసన తెలుపుతున్న వారిని పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అదుపులోకి తీసుకున్నారు. చివరగా.. మద్యం షాపు దక్కించుకున్న మహిళలకు.. బెస్ట్ ఆఫ్ లక్ చెప్పేద్దాం.. తప్పేముంది వ్యాపార మార్గంగా ఆలోచిస్తే చెప్పండి !

**లాటరీల్లో పదనిసలు**

శ్రీకాకుళం జిల్లాలో లాటరీ సందర్భంగా గందరగోళం చోటు చేసుకుంది. అంబేద్కర్ ఆడిటోరియంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పర్యవేక్షణలో లక్కీ డ్రా జరుగుతుండగా.. ఆమదాలవలస సర్కిల్ పరిధిలోని 42వ మద్యం షాపు విషయంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ఈ దుకాణానికి సంబంధించిన డ్రాలో 9వ నెంబర్ వస్తే దాన్ని అధికారులు పొరపాటున 6వ నెంబర్ అని మైక్‌లో బహిరంగంగా అనౌన్స్ చేశారు. దీంతో 6వ నెంబర్ దరఖాస్తుదారుడు సంబరపడ్డాడు. అయితే, అది 6ను తిప్పితే 9 అవుతుందని.. దాన్ని క్రాస్ చెక్ చేయాలని అధికారులను కోరగా.. అది 9 అని తేలింది. దీంతో మళ్లీ అధికారులు వెంటనే 9వ నెంబర్ అని ప్రకటించారు. దీంతో 6వ నెంబర్ వ్యక్తి తీవ్ర నిరాశకు గురయ్యాడు.ఇదే క్రమంలో అధికారులు కావాలనే నెంబర్ మార్చేశారంటూ వారితో వాగ్వాదానికి దిగాడు. తోటి దరఖాస్తుదారులు సైతం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం షాపుల కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నామని.. ఇలాంటి సమయంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అంటూ మండిపడ్డారు. అనంతరం అధికారులు ఆందోళనకారులకు జరిగింది వివరించి సద్దిచెప్పారు. దీంతో వారు శాంతించగా లాటరీ ప్రక్రియ యథావిధిగా సాగింది.అటు, రాష్ట్రవ్యాప్తంగా లక్కీడ్రా ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. లాటరీల్లో దుకాణాలు దక్కించుకున్న వారు నగదు సమీకరించుకునే పనిలో పడ్డారు. ఈ లాటరీలో కొందరి పంట పండింది. బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి ఏకంగా 5 దుకాణాలను దక్కించుకున్నారు. పుట్టపర్తిలో కలెక్టర్ చేతన్ ఆధ్వర్యంలో లాటరీ తీయగా.. ధర్మవరం మున్సిపాలిటీ దుకాణం 1, 4.. ధర్మవరం రూరల్‌లో 12, ముదిగుబ్బ మండలంలో 19, బత్తలపల్లి మండలంలో 14వ నెంబర్ దుకాణాలు ఆయనకు వచ్చాయి. ఒకే వ్యక్తికి ఐదు దుకాణాలు రావడం నిజంగా అదృష్టమేనని అంతా చర్చించుకుంటున్నారు.అటు, రాష్ట్రంలో బుధవారం నుంచి కొత్త మద్యం విధానం అమల్లోకి రానుంది. లాటరీ కేంద్రాలు జన జాతరను తలపించాయి. దరఖాస్తు ఫీజు ద్వారా రూ.1797.64 కోట్ల ఆదాయం వచ్చింది. ఎక్కువ దుకాణాలు తిరుపతి జిల్లాలో ఉంటే అతి తక్కువ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్నాయి. తిరుపతి 227 దుకాణాలకు అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు. అల్లూరి సీతారామారాజు జిల్లాలో 40 మాత్రమే దుకాణాలు ఉన్నాయి. పోటీ ఎక్కువ ఎన్టీఆర్ జిల్లాలో ఉంటే తక్కువ అనంతపురం జిల్లాలో ఉంది. డ్రాలో దుకాణం దక్కించుకున్న వ్యాపారులు 24 గంటల్లో లైసెన్స్ ఫీజు చెల్లించాలి. ఈ నెల 15న ప్రైవేట్ వ్యక్తులకు మద్యం దుకాణాలను అప్పగించనుంది. 16వ తేదీ నుంచి నూతన మద్యం విధానం అమల్లోకి రానుంది. రాష్ట్రంలో అన్ని బ్రాండ్ల బ్రాండెడ్ మద్యం అందుబాటులోకి రానుంది. రూ.99కే క్వార్టర్ మద్యం లభించేలా ఎమ్మార్పీలు నిర్ణయించారు.

# స్వరూపనంద భూములు వెనక్కి..?

**విశాఖపట్టణం, అక్టోబరు 15, పెన్ పవర్:** గత ఐదేళ్లలో మార్మోగిన పేరు స్వామి స్వరూపానంద. విశాఖ శారదా పీఠానికి చెందిన స్వరూపానంద గత ఐదేళ్ల కాలంలో రాజ గురువుగా మారిపోయారు. 2019లో జగన్ అధికారంలోకి రావడానికి స్వరూపానంద చేసిన యాగాలే కారణమని వైసిపి నేతలు విశ్వసించారు.గత ఐదేళ్లుగా శారదా పీఠానికి క్యూ కట్టారు. పర్వదినం నాడు జగన్ ఆగమేఘాలపై విశాఖ శారదా పీఠంలో వాలిపోయేవారు.అటు స్వామిజీ సైతం రాష్ట్ర ప్రభుత్వ ఆగమ సలహాదారుడిగా వ్యవహరించేవారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో చేర్పులు మార్పులు కూడా చేయించినట్లు ఆరోపణలు ఉండేవి. ఏడాదిలో రెండుసార్లు అయినా జగన్ విశాఖలోని శారదా పీఠాన్ని సందర్శించేవారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో విశాఖ శారదా పీఠానికి ఎంతో ప్రాముఖ్యత ఉండేది. అక్కడ జరిగే ప్రతి కార్యక్రమానికి రాష్ట్రంలో పేరు మోసిన వైసీపీ నేతలు వచ్చేవారు. అయితే ఎన్నికల్లో జగన్ ఓడిపోవడంతో స్వామిజీ కనిపించకుండా పోయారు. అయితే ఒకసారి మాట మార్చారు కూడా. తాను అభిమానించే నేతల్లో చంద్రబాబు ఒకరు చెప్పుకొచ్చారు. మంచి పాలనా దక్షుడిగా కొనియాడారు. అయితే ఇటీవల టీటీడీ లడ్డు వివాదం జాతీయ స్థాయిలో ప్రకంపనలు రేపింది. దేశంలో హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు, స్వామిజీలు ఖండించారు. కానీ స్వరూపానంద మాత్రం ఎక్కడా కనిపించలేదుఅయితే స్వరూపానంద కేవలం ఏపీ ప్రభుత్వానికి మాత్రమే రాజ గురువు కాదు. తెలంగాణలో కెసిఆర్ కు సైతం రాజ గురువుగా వ్యవహరించారు. వాస్తవానికి 2014 ఎన్నికలకు ముందు కెసిఆర్ స్వరూపానంద నేతృత్వంలో యాగాలు చేశారు. అధికారంలోకి రాగలిగారు. 2018 ఎన్నికల్లో కూడా అంతే. ఎన్నికలకు ముందు స్వామిజీ యాగం చేశారు. రెండోసారి కెసిఆర్ అధికారంలోకి రాగలిగారు. అప్పుడే తన సన్నిహితుడు స్నేహితుడైన జగన్ కు విన్నవించారు కేసీఆర్. కెసిఆర్ ద్వారా స్వామిజీకి జగన్ దగ్గరయ్యారు. అయితే ఈ ఎన్నికల్లో ఇప్పుడు ఇద్దరూ ఓడిపోవడంతో స్వామిజీ కనుమరుగైపోయారు.అయితే ఆ మధ్యన చంద్రబాబుకు పొగడ్తల వెనుక విశాఖలో శారదా పీఠం భూములు ఉన్నట్లు తెలుస్తోంది. జగన్ హయాంలో భీమిలి బీచ్ సమీపంలో.. విశాఖ శారదా పీఠానికి 15 ఎకరాల భూమిని కేటాయించారు. అక్కడ వైదిక యూనివర్సిటీ ఏర్పాటుకు స్వామిజీ కోరడంతో భూమిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కేవలం నామమాత్రపు ధరగా లక్ష రూపాయలు తీసుకొని 15 ఎకరాల భూమిని కేటాయింపులు చేశారు. బహిరంగ మార్కెట్లు ఆ భూముల ధర 225 కోట్లు గా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై టిడిపి, జనసేన ఆందోళనలు కూడా చేశాయి. అయితే అప్పట్లో జగన్ సర్కార్ మొండిగా ముందుకెళ్లింది. దీనికి తోడు అదే భూమిని కమర్షియల్ గా మార్చుకుంటానని జగన్ సర్కార్ కు దరఖాస్తు చేసుకున్నారు స్వామిజీ. కానీ ఇంతలోనే ప్రభుత్వం మారిపోయింది. దీంతో చంద్రబాబుకు స్వామిజీ పొగడ్తల వెనుక కారణం అదేనని తెలుస్తోంది. కానీ త్వరలో చంద్రబాబు సర్కార్ స్వామిజీకి షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఎంతో విలువైన ఆ భూమిని వెనక్కి తీసుకోనున్నట్లు సమాచారం. అదే జరిగితే స్వామిజీ ఎలా స్పందిస్తారో చూడాలి.

# కోహ్లీతో పోలుస్తూ బాబర్‌కు మద్దతు.. ఫకర్ జమాన్‌కు పాక్ క్రికెట్ బోర్డు షోకాజ్ నోటీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరగబోయే రెండు, మూడు టెస్టులకు స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ పేరు లేకపోవడం సంచలనంగా మారింది. బాబర్ ను ఎంపిక చేయకపోవడంతో పాకిస్థాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్ పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై మండిపడ్డాడు. అతడిని ఎందుకు జట్టు నుంచి తప్పిస్తారని బాబర్ కు మద్దతుగా నిలిచాడు. భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీతో పోలుస్తూ బాబర్ ను వెనకేసుకొచ్చాడు. దీంతో ఫఖర్ జమాన్ కు ఊహించని షాక్ ఇచ్చింది.

సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఉన్న ప్లేయర్ ఇలా సెలక్షన్ కమిటీ నిర్ణయాన్ని తప్పుబట్టడం నిబంధనల్ని ఉల్లఘించడమే అని పాక్ క్రికెట్ బోర్డు అతనికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విధానాలు, ఎంపికను విమర్శించడం ద్వారా ఫఖర్ జమాన్ క్రమశిక్షణ ఉల్లఘించాడని నోటీసుల్లో పీసీబీ పేర్కొంది. ఏడు రోజుల్లోగా.. అంటే అక్టోబర్ 21లోగా ఆ నోటీసులకి సమాధానం ఇవ్వాలని ఫకార్‌ను పీసీబీ ఆదేశించింది.

ఈ నోటీసుల వ్యవహారం ఫఖర్ జమాన్, పీసీబీ మధ్య విభేదాలను మరింత పెంచే అవకాశం ఉంది. సెప్టెంబరులో కూడా ఒకసారి పీసీబీ డైరెక్టర్ తనపై వ్యవహరించిన తీరుపై ఫకార్ జమాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. టీ20 లీగ్ కోసం ఆటగాళ్లకు ఎన్‌వోసీలు ఇవ్వడంలో పీసీబీ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆపరేషన్ డైరెక్టర్ ఉస్మాన్ వాహ్లా జాప్యం చేశారని ఫఖర్ మండిపడ్డాడు.

**ఇంగ్లాండ్‌తో రెండు టెస్టులకి పాక్ జట్టు**

షాన్ మసూద్ (కెప్టెన్), సౌద్ షకీల్ (వైస్ కెప్టెన్), అమీర్ జమాల్, అబ్దుల్లా షఫీక్, హసీబుల్లా (వికెట్ కీపర్), కమ్రాన్ గులాం, మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), నోమన్ అలీ, సైమ్ అయూబ్, సాజిద్ ఖాన్, ఆఘా సల్మాన్, జాహిద్ మహమూద్, మెహ్రాన్ ముంతాజ్, మీర్ హమ్జా, మహ్మద్ అలీ, మహమ్మద్ హురైరా

# బెంగళూరులో మ్యాచ్..న్యూజిలాండ్ క్రికెటర్‌కు సొంతగడ్డ

**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగుళూరు లోని చిన్నస్వామి వేదికగా మంగళవారం(అక్టోబర్ 16) భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి టెస్ట్ జరగనుంది. భారత్ స్వదేశంలో ఈ మ్యాచ్ ఆడనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ కివీస్ స్టార్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర సొంత గడ్డ కావడం విశేషం. రచిన్ రవీంద్ర న్యూజీలాండ్ క్రికెట్ జట్టు తరపున ఆడుతున్నా.. ఇతడి జన్మ స్థలం బెంగళూరు. బెంగళూరు లో క్లబ్ లెవల్ క్రికెట్ కూడా ఆడాడు. ఈ మ్యాచ్ కు ముందు మీడియాతో మాట్లాడిన ఈ యువ ఆల్ రౌండర్ బెంగళూరుపై తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. "నేను పుట్టి పెరిగిందంతా వెల్లింగ్టన్‌లోనే. న్యూజిలాండ్ కు చెందిన వ్యక్తి అయినప్పటికీ భారతీయ సంతతికి చెందినవాడిగా ఎంతో గర్వపడుతున్నాను. ఇప్పటికీ నా కుటుంబంలో చాలామంది ఇక్కడ ఉన్నారు. ఇక్కడ సంప్రదాయాలు, అలవాట్లు నాకు బాగా నచ్చుతాయి. చిన్న స్వామి స్టేడియంలో ఆడడం నాకు ఇదే తొలిసారి కాదు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్నప్పుడు ఈ మైదానంలో ఆడాను. నా ఆట చూడడానికి మా నాన్న వెల్లింగ్ టన్ నుంచి ఇక్కడకి వస్తాడు. ఆ క్షణాలను తలచుకుంటే ఎంతో ఆనదంగా ఉంది". అని రవీంద్ర చెప్పుకొచ్చాడు.

రచీన్ నాన్న పేరు రవి కృష్ణ మూర్తి. ఇతనొక సాఫ్ట్ వేర్ ఆర్కిటెక్ట్. భారత నుంచి న్యూజిలాండ్ వలసవెళ్లిన వీరి కుటుంబం అక్కడే స్థిరపడ్డారు. క్రికెట్ మీద ఆసక్తితో రచీన్ రవీంద్ర బాగా ఆడి న్యూజిలాండ్ జాతీయ జట్టులో సెలక్ట్ అయ్యాడు. ప్రస్తుతం రచీన్ రవీంద్ర సూపర్ ఫామ్ లో ఉన్నాడు. భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ లో సత్తా చాటిన ఈ యువ ఆల్ రౌండర్ తన బ్యాటింగ్ తో తొలి సారి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ క్రమంలో కివీస్ తరపున అన్ని ఫార్మాట్లలో చోటు దక్కించుకుని కీలక ప్లేయర్ గా ఎదిగాడు.




# నేడు భారత్-న్యూజిలాండ్ టెస్టు జరిగేనా?... ఐదు రోజులూ వర్షాలేనట!

**భారత్-కివీస్ మధ్య రేపు బెంగళూరులో తొలి టెస్టు ప్రారంభం**

**నేడు,వర్షాలు కురిసే అవకాశం 90 శాతం ఉందన్న ఐఎండీ**

**నిన్న వర్షం కారణంగా భారత జట్టు ప్రాక్టీస్ సెషన్ రద్దు**




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్-న్యూజిలాండ్ మధ్య (బుధవారం) బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ప్రారంభం కావాల్సిన తొలి టెస్టుకు వరుణుడు అడ్డంకులు సృష్టించేలా ఉన్నాడు. మ్యాచ్ జరిగే ఐదు రోజులూ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ ఉదయం ప్రారంభమైన వర్షం కురుస్తూనే ఉండడంతో భారత జట్టు ప్రాక్టీస్ సెషన్ కూడా రద్దయింది.

మ్యాచ్ జరిగే మొదటి రెండు రోజులూ దాదాపు 90 శాతం వరకు వర్షం కురిసే అవకాశం ఉందని, మూడో రోజు 67 శాతం, శనివారం 25 శాతం, ఆదివారం 40 శాతం వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్, టీ20 సిరీస్‌ను గెలుచుకుని మంచి ఊపుమీదున్న భారత జట్టు కివీస్‌ను కూడా సొంతగడ్డపై క్లీన్‌స్వీప్ చేయాలని ఉవ్విళ్లూరుతోంది. అదే జరిగితే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో టీమిండియాకు చోటు ఖాయమవుతుంది. తొలి టెస్టు కనుక వర్షార్పణం అయితే మాత్రం ఈ విషయంలో భారత్‌కు కొంత ఇబ్బంది తప్పదు.



సురభి జ్యోతి ఈ డ్రెస్‌లో బోల్డ్ ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది

# శ్రుతి హాసన్.. ఆ మూవీ నుంచి తప్పుకుందా?



ప్రగ్యా జైస్వాల్ ఈ డ్రెస్‌తో తన స్టైల్‌ని చూపించింది

**హైదరాబాద్ పెన్ పవర్:** స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ గురించి అందరికీ తెలిసిందే. విలక్షణ నటుడు కమల్ హాసన్ వారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. మొదట్లో సింగింగ్ లో తన టాలెంట్ ను నిరూపించుకున్న అమ్మడు.. ఆ తర్వాత హీరోయిన్ గా సత్తా చాటుతున్నారు. తెలుగులో పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ సినిమాలో శ్రుతి హాసన్ నటనకు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు వచ్చాయి. అయితే టాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోలతో వర్క్ చేసిన శ్రుతి హాసన్.. చివరగా సలార్ మూవీలో కనిపించారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన ఆ సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు చిత్రాల పరంగా చూస్తే.. డెకాయిట్ మాత్రమే ఉంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ షనైల్ డియో తొలిసారి ఇండస్ట్రీకి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఆ సినిమాలో అడవి శేష్ హీరోగా నటిస్తున్నారు. %ూశ్రీంశీ =ఝుం% – 'సాహెూ' శ్రద్ధ పెళ్లి కబురు ఇప్పటికే ఆ సినిమా నుంచి రిలీజ్ అయిన టీజర్.. మంచి రెస్పాన్స్ అందుకుంది. మూవీపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. అల్లర్లు జరిగిన ప్రాంతంలో తుపాకీ పట్టుకుని.. శ్రుతి గ్లింప్స్ లో కనిపించారు. అడవి శేష్, శ్రుతి ప్రేమించుకుని విడిపోయి మళ్లీ కలిసి దోపిడీలు చేయడం చుట్టూ సినిమా తిరుగుతున్నట్లు టీజర్ ద్వారా క్లారిటీ వచ్చింది. ఇంటెన్స్, లవ్ యాక్షన్ చిత్రంగా డెకాయిట్ తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. అయితే శ్రుతి ఆ మూవీ నుంచి తప్పుకున్నారని ప్రచారం సాగుతోంది. %ూశ్రీంశీ =ఝుం% – తొలిప్రేమ దర్శకుడికి ఇన్నాళ్ళకు ఓ లక్కీ ఛాన్స్ డేట్స్ ఇష్యూ వల్ల శ్రుతి హాసన్ డెకాయిట్ ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. డైరెక్టర్ షనైల్ డియో తన ఫ్యామిలీలో మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తడం వల్ల రీసెంట్ గా అమెరికాకు వెళ్లారట. ఇప్పటికే ఫిక్స్ చేసుకున్న షూటింగ్ షెడ్యూల్స్ వాయిదా పడ్డాయి! దీంతో తన డేట్స్ అడ్జెస్ట్ చేసుకోలేక శ్రుతి హాసన్.. మూవీ నుంచి బయటకు వచ్చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మూవీ యూనిట్.. మరో హీరోయిన్ కోసం సెర్చ్ చేస్తున్నట్లు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. %ూశ్రీంశీ =ఝుం% – స్టార్ సిస్టర్స్ రాకతో ఆ షో సూపర్ హిట్ దీంతో ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. పలువురు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సగం షూటింగ్ అయ్యాక శ్రుతి హాసన్ మూవీ నుంచి తప్పుకుంటే నిర్మాణ ఖర్చు భారీగా పెరుగుతుందని చెబుతున్నారు నెటిజన్లు. దానికి తోడు ఆమెకు సరైన రీప్లేస్ మెంట్ దొరకడం కష్టమని అంటున్నారు. కాబట్టి శ్రుతి హాసన్ కోసం మేకర్స్ వెయిట్ చేయడమే కరెక్ట్ అని అభిప్రాయపడుతున్నారు. మరి డెకాయిట్ విషయంలో వస్తున్న వార్తలు నిజమో కాదో తెలియాల్సి ఉంది.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com